

ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి..

ఎంత గొప్పగా మరణించావో నీ మరణం చెప్పాలి

- మహాత్మ గాంధీ


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 129 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (15-01-2023) | పేజీలు : 7


## మూడు ముక్కలాట ముఖ్యమంత్రి

# రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూస్తున్నాడు

- పొద్దున పథకమని డబ్బిస్తాడు... సాయంత్రం సారాయితో పట్టుకు పోతాడు
- ఉపాధి లేనప్పుడు నిలదీయకపోతే ఎలా?
- డబ్బు అవసరం లేని రోజు వస్తే సినిమాలు వదిలేస్తా
- కడశ్వాస వరకు రాజకీయాలు వదలను.. ప్రజల్నీ వదలను
- గౌరవం తగ్గకుండా పొత్తు కుదిరితే ఓకే.. లేదంటే ఒంటరిగానే
- సరైన రాజు లేకపోతే సగం రాజ్యం నాశనం అవుతుంది.
- జనసేన మెరుగైన పాలన అందిస్తుంది.
- వలసల రాజధానిని ఆర్థిక రాజధాని చేస్తాం
- గిరిజన యువతకు గంజాయి సాగు కష్టాన్ని తప్పిందాం
- రణస్థలం యువశక్తి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**శ్రీకాకుళం, (జనస్వరం) :** మూడు ముక్కల ముఖ్యమంత్రికి ఆటిన్ రాజులు.. డైమండ్ రాణీలు బాగా తెలుసు.. అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని కుట్ర చేస్తున్నారు.. మూడు ముక్కలాట.. గాంబ్లింగ్ మీద మంచి పట్టున్న ఈ ముఖ్యమంత్రికి ఆ ముక్కల పద్ధతి వదలడం లేదని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విమర్శించారు. పొద్దున్నే పథకం కింద డబ్బులు ఇచ్చి సాయంత్రం సారాయి కింద పట్టుకుపోతాననే ఈ మూడు ముక్కల ముఖ్యమంత్రిని నమ్మొద్దన్నారు. జనసేన పార్టీ ప్రభుత్వం వస్తే ఈ మూడు ముక్కల ముఖ్యమంత్రి కంటే గొప్పగా పథకాలు అందచేస్తాం. ఒక్క పథకం కూడా తీసేయం అని అన్నారు. ఉత్తరాంధ్రను వలసల రాజధాని కాదు.. ఆర్థిక రాజధానిగా చేస్తామని తెలిపారు. గురువారం శ్రీకాకుళం జిల్లా రణస్థలం వేదికగా జరిగిన యువశక్తి సభలో పాల్గొన్నారు. వివేకానంద వికాస వేదిక నుంచి సభకు లక్షలాదిగా హాజరైన యువతను ఉద్దేశించి సుధీర్ఘ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..

**మీ బంగారు భవిష్యత్తు నా బాధ్యత**

మనల్ని ఎవడ్రా ఆపేది.. యువతరానికి ఏం సంపద వదిలిపెట్టాం.. యుద్ధం, రక్తం, కన్నీరు తప్ప.. గాయాలు, బాధలు, వేధనలు తప్ప.. కలలు తప్ప.. పిరికితనం మోసం తప్ప.. ఒక దేశపు సంపద నదులు కాదు.. అరణ్యాలు కాదు. ఖనిజాలు కాదు. కలల ఖనిజాలతో చేసిన యువత, అలాంటి యువతకు స్వామి వివేకానంద జయంతి రోజున హృదయ పూర్వక నమస్కారాలు. మీ బంగారు భవిష్యత్తు కోసం బాధ్యతగా పని చేస్తామని తెలియ చేసుకుంటూ సభను ప్రారంభిస్తున్నా...

**నాకు ఓనమాలు నేర్పిన నేల ఉత్తరాంధ్ర**

చేతికి చేతి కర్ర కావాల్సిన రోజు వచ్చినప్పుడే మనవడి విలువ తెలుస్తుంది. ఒక తరం పెరుగుతూ వయసు వచ్చేస్తుంటే భావితరం తాలూకు విలువ తెలుస్తుంది. ఇప్పుడున్న నాయకులు వారి బిడ్డల కోసం ఆలోచిస్తున్నారు. మీ తరం కోసం మీ బిడ్డల కోసం ఆలోచించడం లేదు. నేను ఇన్ని కోట్ల మందికి తెలిసి ఉండొచ్చు. అయినా నేను సగటు మధ్య తరగతి వ్యక్తినే. సామాన్యుడినే. నాకు, ఉత్తరాంధ్రకు సంబంధం ఉంది. నాకు నటనలో ఓనమాలు నేర్పింది ఉత్తరాంధ్రే. ఉత్తరాంధ్ర ఆట, పాట, కవిత, కళ, నాకు నటన నేర్పిన గురువు ఉత్తరాందే. ఏం పిల్లడో ఎల్దమొస్తవా అన్న వంగపండు స్ఫూర్తితో నటన నేర్చుకుంటున్న సందర్భంలో నాకు రాజకీయ సామాజిక చైతన్యం నేర్పిన నేల ఇది. ఆ చైతన్యం ఉత్తరాంధ్రలో వచ్చింది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న స్టీల్ ప్లాంట్ లో పని చేసే ఉద్యోగులు చాలా మంది నటన నేర్చుకునే సమయంలో నాకు అండగా

**నాకున్నది సగటు మనిషి ఆలోచనే**

నేను తిట్టడానికి మీటింట్ పెట్ట లేదు. నాకున్నది సగటు మనిషి ఆలోచన. కొంత మంది ఎందుకో ప్రత్యేక పరిస్థితుల్లో పుడతారు. విద్య, వైద్యం, ఉపాధి కొంత మందికి ఎందుకు దొరుకుతాయి? కష్టం వస్తే ఈ శాఖలు సాయం ఎందుకు చేయవు. దేశం ఎందుకు సాయం చేయదు. అన్న కోసం ప్రతి సగటు మనిషిలో ఉంటుంది. నేనూ అలాంటి సగటు మనిషిన్, మన దేశం... మహనీయుల త్యాగాలు నాలో బాధ్యత పెంచాయి. దేశ భక్తిని పెంచాయి. కష్టజీవులకు అండగా ఉండమని చెప్పాయి. సినిమాల్లోకి వెళ్లినా అనుక్షణం నా మనసు కష్టాల్లో ఉన్న ప్రజల గురించి, ఉద్యోగం ఉపాధి లేని యువత గురించే ఆలోచించింది. నా గురించి నేను ఎప్పుడూ ఆలోచించను. నా గురించి నేను తొలిప్రేమ నుంచి ఖుషి వరకు మాత్రమే ఆలోచించాను. నాకు కోరికలు లేవు. ఖుషీ తర్వాత ఇంకా పెద్ద స్టార్ అవ్వొచ్చేమో. జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయికి వెళ్లొచ్చేమో అనుకున్నాను. నా మనసు మాత్రం ఎప్పుడూ బాధల్లో ఉన్న వాళ్ల గురించే ఆలోచించేది. అది నన్ను ఆనందంగా ఉండనివ్వలేదు. నేను ఈ రోజున ప్రతి ఎదవ చేత, సన్నాసి చేత, మాటలు అనిపించుకుంటున్నా నాకు బాధ లేదు. నేను ఇటువంటి సన్నాసుల చేత మాటలు అనిపించుకోకుండా గడిపేయగలను. ఇటువంటి సన్నాసులు రాజకీయాల్లోకి రాకముందు నా పక్కన నిల్చుని ఫోటోలు కూడా తీయించుకున్నారు. మీకోసం పోరాటం చేసి అలాంటి ఎదవలతో తిట్టించుకోవడాన్ని విజయంగానే భావిస్తాను. నేను నా కోసం కంటే సాటి మనిషి కోసం జీవించడానికి ఇష్టపడతా.

**అధికారం రాగానే బానిసల్లా చూస్తారు**

దేశభక్తి.. రాజ్యాంగం,, దేశానికి సంబంధించిన విధులు.. సామాజిక బాధ్యతలు అంటూ పుస్తకాల్లో చెప్పిన రాజకీయ నాయకులు బయటికి వచ్చి బాధ్యత లేకుండా మాట్లాడతారు. అధికారంలో కూర్చోగానే మనం వారి బానిసల్లాగా చూసే వ్యక్తిత్వాలు నాకు చిరాకు కలిగించాయి. సినిమాల్లో రెండున్నర గంటల్లో సమస్యలు తీర్చేయొచ్చు. నిజ జీవితంలో ఉద్దానం. సమస్య ఇప్పటికీ తీర్చలేదు. రాష్ట్ర విభజన జరిగిన తీరు చూసి రాజకీయ పార్టీ పెట్టినప్పుడు నాదగ్గర ఎవరూ లేదు. ఇంత సమూహం నా వెంట ఉంటారని తెలి యదు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు అందరిలాగా మెటికలు విరుస్తూ కూర్చోవాలా.. నా దేశం కోసం సమా జం కోసం ముందుకు రావాలా.. అని ఆలోచించినప్పుడు మహా అయితే నా ప్రాణం పోతుంది. కానీ ఒక సత్యాన్ని బలంగా మాట్లాడిన వాడినవుతాను అనిపించింది. నాకు పిరికితనం చిరాకు. నీలో సాహసం ఉంటే దేశం అంధ కారంలో ఉంటుందా? అన్న సిద్ధాంతాన్ని పాటించే వాడి ని. మొన్న టిడ్కో ఇళ్ల గురించి విజయనగరం వస్తే యువత మాట్లాడేందుకు భయపడుతున్నారు. కోపం ఉంది కానీ భయం ఉంది. ఈ రాజకీయ నాయకులు ఏమైనా దిగి వచ్చారా? మనలా వారికి రక్తమాంసాలే ఉన్నాయి. మనం ఒక దెబ్బ కొడితే వారికి తగులుతుంది.

**ఇది కళింగాంధ్ర కాదు కలియబడే ఆంధ్ర**

ఈ దేశంలో మనల్ని నిందించే రాజకీయ నాయకుడికి ఎంత హక్కు ఉందో వారిని మించిన హక్కు మనకి ఉంది. ఇది ఉత్తరాంధ్ర పోరాట గడ్డ. ఇది కళింగాంధ్రకాదు కలియబడే ఆంధ్ర. తిరగబడే ఆంధ్రకు చెందిన మీరే కామ్‌గా ఉంటే ఎలా? ఉపాధి అవకాశాలు లేనప్పుడు నాయకుల్ని నిలదీయకపోతే ఎలా? వలసలు వెళ్లిపోయే మీరు నాయకుల్ని అడగకపోతే ఎలా? నాకు గిడుగు రామ్మూర్తి జీవితం ధైర్యం నేర్పింది. జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో శ్రీ శ్రీ మహాప్రస్తానం నేర్పింది. ఒక రావి శాస్త్రి, ఒక చాసో ఇలాంటి ఎందరో మహానుభవుల్ని చదివాను. శ్రీకాకుళం నేల ఎంత గొప్పదో గిడుగు రామ్మూర్తి జీవితమే ఉదాహరణ. గిడుగు రామ్మూర్తి గిరిజనుల కోసం, సవరల కోసం చేసిన త్యాగం అంతా ఇంతా కాదు. వినలేనితనంతో తెలుగు భాష ఉద్యమం కోసం పాటుపడిన మహాను భావుడు. చివరి దశలో ఒక రచయిత అయి ఉండి పలాస రాజు గారితో గొడవ పెట్టుకుని వీధి పోరాటాలు చేశారు. అలాంటి ఆయనకు మోకరిల్లి నమస్కరిస్తున్నా. రాజకీయాల్లోకి రావడానికి ఇలాంటి మహానుభావులే కారణం.

**పోరాటయాత్ర నాకు ఉత్తరాంధ్ర కష్టాలు చూపింది**

స్వామి వివేకానంద 30 ఏళ్ల వయసులో చనిపోయారు, భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులో ప్రాణత్యాగం చేశారు, ఆజాద్ 25 సంవంత్సరాలకు చనిపోయారు. వీరు మన కోసం రక్తం చిందిస్తే మనం ఏం చేస్తున్నాం? నేను డబ్బులు, పేరు సంపాదించి అందరి లాగే ఉంటే ఎలా అన్న ఆలోచనే నాతో పార్టీ పెట్టించింది. నాకు తెలిసిందల్లా పోరాటం చేయడమే. ఎదవల్ని బాగా ఎదుర్కోవడం తెలుసు. గుండా గాళ్లని ఎలా తన్నాలో తెలుసు, భాష, యాస, కులం, గోత్రం, మతం, ప్రాంతం ఇవన్నీ మనం దక్కినవి . శ్రీ జాషువా విశ్వనరుడి వైపు పయనించే వ్యక్తిని నేను. పార్టీ స్థాపించినప్పుడు గాని, ఉత్తరాంధ్రలో పోరాట యాత్ర చేసినప్పుడు గాని డబ్బులు లేవు. నా అకౌంట్ లో రూ. 13 లక్షలే ఉన్నాయి. పోరాటయాత్రకు బయలుదేరినప్పుడు అకౌంట్ లో అదే రూ. 13 లక్షలే ఉన్నాయి. కళ్యాణ మండపాల్లో పడుకుందాం. లేదంటే రోడ్ల మీద పడుకుందామన్నాను. నేను సిద్ధంగా ఉన్నా మా నాయకులు కొంత మంది అప్పటికి సిద్ధంగా లేరు. నేను ఎక్కువ సుఖాలు చూసినా ఈ క్షణాన వదిలేయగలను. రోడ్ల మీద పడుకున్న వ్యక్తుల్ని, ఉద్దానంలో కిడ్నీలు కోల్పోయిన వారిని చూశాను. వారి కోసం ముందు ప్రయాణం చేద్దాం. నాతో నిలబడిన వాళ్లే నిలబడతారు. లేదంటే నడుచుకుంటూ వెళ్లామని మొదలుపెట్టిన పోరాట యాత్ర నాకు ఉత్తరాంధ్ర కష్టాలు చూపింది. అరకు గిరిజనుల సమస్యలు చూపించింది. ఉపాధి అవకాశాలు లేక గంజాయి సాగులో యువత ఎలా నలిగిపోతున్నారో చూపింది. వీరందరికీ ఏదైనా చేద్దామంటే... సభలకు ఇసుక వేస్తే రాలనంత జనం వచ్చారు. మార్పు వస్తుందని కలలు కన్నాను, ఓట్లు వేసేప్పుడు నన్ను వదిలేశారు. నేను బాధపడలేదు. నాకు అవమానాలు, పరువులు లేవు. ఆశయం ఉన్న వాడికి ముందడుగే ఉంటుంది.


వివరాలు 4 లో ...





# ఒకప్పటి "సంక్రాంతి" హడావుడి ఇప్పుడెక్కడా..?

- రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పెద్ద పండుగ
- కనిపించని హరిదాసు.. రంగవల్లులు
- ఇప్పటి తరానికి ఇది సెలవుల పండుగగానే తెలుసు..
- పండుగల గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనదే..!

హిందువులకి ఎంతో ఇష్టమైన పండుగల్లో సంక్రాంతి పండుగ ఒకటి. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ ఇలా వరుస పండుగలతో పల్లెటూర్లు సందడి చేస్తుంటాయి. భోగి రోజున తెల్లవారుజామునే లేచి కట్టెలు, ఎండిన చెట్ల కొమ్మలు అవీ తెచ్చి భోగి మంట వేస్తారు. ఆ మంటల్లో వేడి నీళ్లు మరగబెట్టుకుని ఆ నీళ్లతో స్నానం చేస్తారు. అయితే భోగి మంటలు వేసేది.. కేవలం చలిని తట్టుకోవడం కోసమేనా? అంటే కాదు. భోగి మంటలు వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. శాస్త్రీయ కారణాలు తెలుసుకునే ముందు భోగి పండుగ ఎలా వచ్చింది? భోగి మంటల పేరుతో మనుషులు చేసే తప్పులు ఏమిటి? పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటి రోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబరాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు వెచ్చదనం కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకుంటారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చింది. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం అనుభవము. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అంటాము. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అంటారని మన అందరికి తెలిసింది. మరైతే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం మరియు "శాస్త్రీయ కారణాలు" తెలుసుకుందాం..

"భుగ్" అనే సంస్కృత పదం నుండి భోగి అనే పదం వచ్చింది. భోగం అంటే సుఖం. పూర్వం ఈ దినమే శ్రీ రంగనధాస్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీని సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది మన పురాణ గాద.. శ్రీ మహా విష్ణువు వామన అవతారంలో బలి చక్రవర్తిని పాతాళం లోకి తొక్కిన పురాణ గాద మనందరికీ తెలిసిందే. అయితే తరువాత బలి చక్రవర్తికి పాతాళ రాజుగా ఉండమని, ప్రతి సంక్రాంతికి ముందు రోజున పాతాళం నుండి భూలోకానికి వచ్చి ప్రజల్ని ఆశిర్వదించమని వరమివ్వడం జరిగిందట. బలిచక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని మన పురాణాలలో చెప్పబడింది. కృష్ణుడు ఇంద్రుడికి ఒక పాఠం నేర్పుతు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమ్మైన రొజు ఇదే. శాపవశంగా పరమేశ్వరుని వాహనమయిన బసవన్నని భూమికి పంపించి రైతుల పాలిట దైవాన్ని భూమికి దిగి వచ్చిన రొజు ఇదే అనేవి కూడా పురాణాల గాథ. సాదారణంగా అందరు చెప్పేది, ఇది చలి కాలం కనుక వెచ్చదనం కోసం మంటలు వేస్తారని. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నెలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. దేశి ఆవు పేడ పిడకలని కాల్చడం వలన గాలి శుద్ధి అవుతుంది. సుక్ష్మక్రిములు నశిస్తాయి. ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. దాని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలం లో అనేక వ్యాదులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పిడిస్తాయి. వాటికి ఔషదంగా ఇది పని చేస్తుంది. భోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రవి, మామిడి, మేడి మొదలైన ఔషద చెట్ల బెరడ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యని వేస్తారు. అగ్ని హెూత్రంలో వేయబడిన ప్రతి 10 గ్రాముల దేశి ఆవు నెయ్యి నుంచి 1 టన్ను ప్రాణవాయువు (oxygen) ను విడుదల చేస్తుంది. ఈ ఔషద మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదల అయ్యే గాలి అతి శక్తివంతమైంది. మన శరీరంలోని 72,000 నడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. ఒకరికి రోగం వస్తే దానికి తగిన ఔషదం ఇవ్వవచ్చు, అదే అందరికి వస్తే అందరికి ఔషదం సమకూర్చడం దాదాపు అసాధ్యం. అందులో కొందరు వైద్యం చెయించుకొలేని పేదలు కూడా ఉండవచ్చు. ఇదంతా ఆలోచించిన మన పెద్దలు అందరు కలిసి భోగి మంటల్లో పాల్గొనే సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుండి వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. కులాలకు అతీతంగా అందరు ఒక చోట చేరడం ప్రజల మద్యన దూరాలను తగ్గిస్తుంది, ఐక్యమత్యాని పెంచుతుంది. ఇది ఒక రకంగా అగ్ని దేవుడికి ఆరాధనా, మరోరకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా. కానీ మనం ఫాషన్, సృజనాత్మకత పేరుతో రబ్బరు టైర్లను పెట్రోలు పోసి తగల బెట్టి, దాని విష వాయువులను పిలుస్తూ, కాలుష్యాన్ని చేస్తూ మన ఆరోగ్యాన్ని తగలేసుకుంటున్నాం. పర్యావరణాన్ని నాశనం చేస్తునం. ఉన్న రోగాలే కాక కొత్త రోగాలని తెచ్చుకుంటున్నాం. ఇక భోగి మంటల్లో పనికిరాని వస్తువులని కాల్చండి అని వింటుంటాం.



## ఎడిటోరియల్

పనికి రాణి వస్తువులు అంటే ఇంట్లో ఉండే ప్లాస్టిక్ కవర్లు, వైర్లు లాంటివి కావు. ఇక్కడ మనం చరిత్రకి సంబంధించిన ఒక విషయం గుర్తుకు తెచ్చుకోవాలి. మన భారతదేశంలో ఉన్న జ్ఞాన సంపదను నాశనం చేస్తే కాని భారత దేశాన్ని ఆక్రమించుకోలేమనుకున్న బ్రిటిషు దండుగులు, భోగి మంటల్లో పాత సామాన్లు తగల బెట్టాలనే నెపంతో అమాయక ప్రజలు ఎన్నో వందల సంవత్సరాలుగా వారసత్వంగా కాపాడుకుంటూ వస్తున్న అతి ప్రాచిన తాళపత్ర గ్రంధాలను భోగి మంటల్లో వేసి కల్పించేసారు. నిజానికి భోగి మంటల్లో కచాల్సింది పాత వస్తువులని కాదు, మనలోని పనికి రాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలు వస్తాయి. భోగి పళ్ళను పోయడంలోని అంతరార్దం తెలుసుకుందాం... భోగి రోజున భోగి పళ్ళు పేరుతో రేగి పళ్ళను పిల్లల మీద పోస్తారు. రేగి చెట్టుకు బదరీ వృక్షం అనే సంస్కృత పేరు. రేగి చెట్లు, రాగి పండ్లు శ్రీమన్నారాయణ స్వామి ప్రతి రూపం. ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన ఫలం. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపళ్ళతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. వాటిని తలపై పోయడం వలన శ్రీ లక్ష్మి నారాయణుల అనుగ్రహం మన పిల్లల పై ఉంటుంది అని, పిల్లలకి ఉన్న దిష్టి తొలగి పోయి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని మన పెద్దల విశ్వాసం. మన బాహ్య నేత్రాలకి కనిపించని బ్రహ్మ రంధ్రం మన తల పై భాగంలో ఉంటుంది. ఈ భోగి పండ్లను పోయి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లలు జ్ఞానవంతులు అవుతారు. రేగు పండ్లు సూర్య కిరణలలోని ప్రాణశక్తి ని అధికంగా గ్రహించి, నిల్వ ఉంచుకుంటాయి కనుక వీటిని తల మీద పోయడం వలన వీటిలోని విద్యుచ్ఛక్తి, శరీరంపై, ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపించి మంచి ఫలితాలు ఇస్తాయి.అందువలనే పిల్లలకి భోగి పండ్లు పోసి అసిర్వాదిస్తారు. మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్దాలు, అంతర్దాలు, రహస్యాలు ఉంటాయి. అవి తెలియకపోయినంత మాత్రం చేత ఆచార, సాంప్రదాయాలను ముఢనమ్మకలు అనుకోవడం మూర్ఖత్వం. వాటి విలువలను తెలుసుకొని చేసుకుంటే అవి మనకి మార్గదర్శకులు అవుతాయి. అయితే ఈ పండుగ సమయంలో ప్రతి ఇంటి ముందు రంగురంగుల రంగావల్లులతో ముగ్గులు వేసి వాటి మధ్య గోబెమ్మలు ప్రతిష్టింపజేస్తారు. వాటి మధ్య హరిదాసు వేసే సంప్రదాయ నృత్యం అందరిని అకట్టుకుంటుంది. సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. అయితే మనకు పన్నెండు రాశులు ఉన్నాయి. ఆ పన్నెండు రాశులలోకి సూర్యుడు ప్రవేశించే క్రమంలో మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. సూర్య సంక్రమణం జరిగే టపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ఇలా ప్రతి మాసం ఒక సంక్రాంతి ఉంటుంది. సౌరమాన కాలెండరులో ప్రతినెల ఒక సంక్రాంతితో ప్రారంభమవుతుంది. నవ్యాంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రముఖంగా జరుపుకుంటారు. ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పిత్రు దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది. ఇది సంక్రాంతికి అసల్కైన నిర్వచనం. అయితే ఈ పండుగ గురించి ఇప్పటి తరానికి ఏమాత్రం అవగాహన లేదు. అసలు మన పండుగల గురించి వచ్చే తరానికి తెలపాల్సిన బాధ్యత మనమే తీసుకోవాలి. అలా కాకుండా మనకెందులే అని వదిలేస్తే మూల్యం చెల్లించోక తప్పదు. పాఠకులకు "జనస్వరం టీం" తరపున సంక్రాంతి శుభాకాంక్షలు

– Written By
జమ్ము సాయి కళ్యాణ్
ట్విట్టర్ ఐడి : @kalyan_sj

# జగన్ పాలనలో వ్యాపారస్తులు బోణి కూడా కావడం లేదని గగ్గోలు పెడుతున్నారు

- వైసిపి పాలన ఎప్పుడు పోతుందాఅని దేవుడికి దండం పెడుతున్నారు.
- పవన్ చంద్రబాబు కలయిక తో మార్పు మొదలైంది.
- పవన్ చంద్రబాబులను ఒక దగ్గర చూసి ప్రజలు సంతోషిస్తున్నారు.



**విజయవాడ, (జనస్వరం) :** పశ్చిమ నియోజకవర్గంలో యువశక్తి ప్రచార కార్యక్రమం మూడవ రోజున 37వ డివిజన్ అధ్యక్షులు శిగినంశెట్టి రాము గుప్తా ఆధ్వర్యంలో రమణయ్య కూల్ డ్రింక్ షాప్ వద్ద నుంచి బయలుదేరి మెయిన్ బజార్ మోడరన్ కేఫ్ విజయ బ్యాకరి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతన వెంకట మహేష్ పాల్గొని ప్రతి షాప్ కు వెళ్లి కరపత్రాలను అందజేస్తూ వ్యాపారస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారస్తులు మహేష్ తో జగన్మోహన్ రెడ్డి పాలన సరిగా లేదని, కొన్ని రోజులు అసలు బోణి కూడా కావడం లేదని, పండగ వస్తే ఆనందం పోయి బాధ కలుగుతుందని, జగన్ పాలన ఎప్పుడు పోతుందా అని దేవుడికి దండం పెట్టుకుంటున్నామని, జగన్ పాలనలో ఇక్కడ వ్యాపారం చేయడం కన్నా ఒరిస్సా వెళ్లి మరమరాలు అమ్ముకుంటే బాగుంటుందనిపిస్తుందని, ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు కలయికతో వైయస్సార్సీపీ నాయకుల్లో ఓటమి భయం మొదలైందని, అందుకే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, తప్పక అతి తొందరలోనే వారి భయం నిజమై అధికారం కోల్పోతారని, జగన్ పాదంలో వ్యాపారస్తులు నిత్యం బోణి కూడా కాకుండా నిరాశ నిస్పృహలతో మంచి రోజులు కోసం ఎదురు చూస్తున్నారని, మేము వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించేందుకు పోరాటం చేస్తామని వారికి ఏ సందర్భంలో అయినా అండగా నిలబడతామని, విరాళాల కోసం వెల్లంపల్లి శ్రీనివాస్ వ్యాపారస్తుల్ని అనేక సందర్భాల్లో వేధించారని సమయం కోసం వ్యాపారస్తులందరూ ఎదురు చూస్తున్నారని తప్పక సరైన సందర్భంలో వెల్లంపల్లి శ్రీనివాస్ కు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో తవ్వా మారుతి, కొండేటి దేవానంద్, చల్ల ఏసు బాబు, కిలని రాము యాదవ్, దుర్గ రావు, బేతాళం రవికుమార్, మదన స్టాలిన్ శంకర్, కొప్పిరెడ్డి సత్యనారాయణమూర్తి, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలి

### - జనసేన నేత కొల్లి బాబి



**కైకలూరు, (జనస్వరం) :** పవన్, మెగాస్టార్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని కైకలూరు నియోజకవర్గ స్థానిక సంస్థలు ఎన్నికలు ఇంచార్జ్ కొల్లి వరప్రసాద్ (బాబి) హెచ్చరించారు. ఆదివారం కైకలూరు పట్టణంలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పవన్ కళ్యాణ్, మెగాస్టార్లపై చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే జనసేన కార్యకర్తలు అందరూ నీపై దాడికి పాల్పడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. వీర మహిళ తోట లక్ష్మి మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ సేవా కార్యక్రమాల గురించి మాట్లాడే స్థాయి మంత్రి రోజాకి లేదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే నీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి

- వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకోవాలి
- పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తే.. చూస్తూ ఊరుకోం
- చీకటి జీవోను వెంటనే రద్దు చేయండి
- నెల్లూరు జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి



**నెల్లూరు, (జనస్వరం) :** పవన్ కళ్యాణ్‌పై చేస్తున్న విమర్శనాలు మానుకొని.. ఓటేసి గెలిపించిన ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి మండిపడ్డారు. నగరంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు భేటి అనంతరం రాష్ట్రంలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉలిక్కిపడుతున్నారు. భేటీ తరువాత వైసీపీ మంత్రులు నోటుకి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటే.. ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారన్నారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు వైసీపీ అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలిపించుకుంటే వారికి ఓట్లు వేసిన ప్రజలే అసహించుకునేల ప్రతిపక్షనేతలపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీకి చిత్తసుద్ధి ఉంటే చీకటి జీవో నంబర్ 1ను ఎందుకు తీసుకువచ్చారని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రజా సమస్యలు వినకుండా, ప్రజల వద్దకు వెళ్లీ వారి కష్టాసుఖాలను పలకరించేందుకు వీలులేకుండా చీకటి జీవోను తీసుకొని వచ్చారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాలు, దౌర్జన్యాలు, అరాచకాలపై పోరాడేందుకు రాబోవు రోజుల్లో అంతా కలిసి పోరాడతామని స్పష్టం చేశారు.ఐటి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాద్‌కు ఆశాఖ గురించి అవగాహన కూడా లేదని.. ఎక్కడ కూడా ఒక పరిశ్రమను తీసుకొని రాలేదన్నారు. అతను స్టేజీపై డ్యాన్సలు వేసుకోవాడానికే పనికొస్తారని విమర్శించారు. పేదలందరికి ఇళ్లు అన్న వైసీపీ అందరికి కన్నీల్లే మింగిచ్చిందని అంలాంటి విషయాలపై గృహనిర్మాణ శాఖ మంత్రి దృష్టి పెడితే బాగుంటుందని హితువు పలికారు. వాటిని వదిలేసి పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. యాక్టింగ్, డైలాగులు చెప్పే జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పోలవరం ఎప్పుడు కంప్లీట్ చేస్తారంటే చెప్పలేక పోతున్నారని.. అటువంటి మంత్రులు మనకు ఉండటం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కృషా పెన్నా పరివాహక రిజినల్ కోఆర్టినేటర్ కోలా విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, జిల్లా అధికార ప్రతినిది సుధీర్, జిల్లా నాయకులు షబీర్, ఉమాదేవి, కృష్ణవేని, సావిత్రి, నగర నాయకులు శ్రీధర్, సుల్తాన్ బాషా, శ్రీకాంత్, ఉదయ్, శ్రీను సర్వేపల్లి నాయకులు, బొబ్బేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలిస్తేనే కలవరమా.. వారాహిపై వస్తే ఏమవుతారో???

### జనసేన నాయకులు భవానీ రవి శంకర్

**అనంతపురం (జనస్వరం) :** కుప్పంలో జరిగిన సంఘటనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలిపేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సాధారణంగా కలిస్తేనే వైసీపీలో కలవరం మొదలైంది. ఇక వారాహిపై పవన్ కళ్యాణ్ రాష్ట్ర పర్యటన చేస్తే ఏమవుతారో మీ దుర్మార్గపు పాలనకు కౌంట్ డౌన్ మొదలైందని జనసేన కార్యనిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. పవన్ కళ్యాణ్‌పై వైసిపి మంత్రులు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ.. రాజకీయాలలో ప్రతిపక్ష నేతలు కలిసి జనసేన కార్యనిర్వహణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ మాట్లాడితే తప్పు అన్నట్టుగా వైసిపి కలరింగ్ ఇచ్చే ప్రయత్నం చేయడం వారి అభద్రత భావానికి నిదర్శనం అన్నారు. వైసిపి మంత్రులు వారి వారి శాఖలపై దృష్టి సారించకుండా.. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేసి.. కేవలం పవన్ కళ్యాణ్‌ను విమర్శించడమే లక్ష్యంగా పని చేయడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. ప్రజా వ్యతిరేకతను. తాళలేక ప్రతిపక్ష నేతల గొంతు నొక్కాలని తీసుకొచ్చిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తామంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో మీ భరతం పడతామని భవాని రవికుమార్ అల్టిమేటం ఇచ్చారు.



## నారీస్వరం

### యువత మేలుకో..

## నీ తల రాతను మార్చుకో..

రాష్ట్ర విభజన మాయని గాయంగా ఓ పక్క ఉంటే విభజిత రాష్ట్రాన్ని కాస్తా పాలకులు అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి పేరుతో వివిధ ప్రాంతాలుగా విడగొట్టారు కానీ ఇప్పటికీ ఎన్నో ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా అభివృద్ధికి నోచుకోని ఉత్తరాంధ్ర లాంటి ప్రాంతాలు ఇంకా ఉన్నాయి. సమాజ, దేశం పట్ల ప్రేమ అణువంతైనా లేని పాషాణంగా మారి ప్రలోభాల భ్రాంతిలో ప్రజలను ఉంచే స్థితికి విరుద్ధంగా "యువశక్తి" కార్యక్రమాన్ని నిర్వహించి ఎందరో యువతలో స్ఫూర్తిని నింపారు జనసేనాని పవన్ కళ్యాణ్. రేపటి తరాల కోసం, స్వచ్ఛమైన సమాజం కోసం, పారదర్శకత కోసం, జవాబుదారీతనం కోసం, ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న పరిష్కారం కానీ సమస్యలను రాష్ట్రం నలువైపు నుండి తమ గళం వినిపించేందుకు 100 మందిని ఒక వేదికపై చేర్చి జాతీయ యువజన దినోత్సవం నాడు యువతను మరింత ముందుకు నడిపించేందుకు సమాయత్తం చేసి మార్గదర్శనం చేసేందుకు చేసిన ఈ ప్రయత్నం అనితర సాధ్యం. "యువతరానికి ఏ సంపద విడిచిపెట్టాం యుద్ధం రక్తం కన్నీరు, తప్ప గాయాలు బాధలు వేదనలు తప్ప, కలలు కలలు తప్ప, పిరికితనం మోసం తప్ప అని సందేశం ప్రారంభించి, ఒక దేశపు సంపద నదులు కాదు, అరణ్యాలు కాదు ఖనిజాలు కాదు.. కలల ఖనిజాలతో చేసిన యువత అని శేషేంద్ర శర్మ వ్రాసిన అక్షర సంపదతో ఉత్తేజం నింపుతూ ఉత్తరాంధ్ర సమస్యలన్నీ ఉదహరిస్తూ ఆ సమస్యలన్నింటికి పరిష్కారం తాము చూపగలం అని చెప్పటం సమస్యల పట్ల ఉన్న అవగాహన పరిష్కారానికి చెప్పట్టగలిగే కార్యాచరణ చేయగల సత్తా, ఆయన చిత్తశుద్ధి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.

ఇక ఉత్తరాంధ్ర విషయానికి వస్తే కళలకు ప్రసిద్ధి, పచ్చని ప్రకృతి, అపార ఖనిజ సంపద, అక్రమ మైనింగ్, పొడవైన తీర ప్రాంతం, ఉద్దానం, వ్యవసాయం, తాగు నీరు, సాగు నీరు, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య లాంటి కనీస సౌకర్యాల లేకపోవటం, గంజాయి సాగు మత్స్యకారులను పట్టించుకోకపోవడం ఉపాధి లేక వలసలు, విశాఖ స్టీల్ ప్లాంట్, సెజ్‌లు భూముల కబ్జాలు ఇలా ఎన్నో సమస్యలపై వివరిస్తూ ప్రభుత్వ తీరును, ఆ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, మంత్రులను దుయ్యబట్టారు.

ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు అధికారం లేకుండా ఏ స్వార్థం లేకుండా కార్మిక, కర్షక, శ్రామిక, అణగారిన, అన్నార్తుల, బాధిత, పీడిత, వర్గాలకు, యువతకు, మహిళకు నేను అండగా ఉంటానని అభయం ఇవ్వటమే కాదు అక్రమార్కుల, ఆక్రమణదారుల, దౌర్జన్యకారుల, దోపిడీ దారులకు హెచ్చరిక చేయటమే కాక బాధితుల గుండె గోడు వింటూ. పీడితుల ఘోష చూసి చలిస్తూ, అణగారిన వర్గాల వారి అండగా నిలుస్తూ, అన్నింటికీ మించి మనోధైర్యం నింపి అభయమిచ్చే విధంగా యువతకు స్ఫూర్తిని రగిల్చారు. అవి మాటలు కావు తుపాకీ నుండి పేలిన తూటాలు, పాలకుల పై సమస్యలపై ప్రశ్నించుటకు పోరాడుటకు అవి దిశా నిర్దేశాలు. రేపటి పోరాటాలకు మార్గదర్శకాలు.

ఉత్తరాంధ్ర నుండి వలసలు ఆగిపోయేలా చేసి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేసి ఏ పెట్టుబడులు, ఉపాధి కలిపించే పరిశ్రమలు వెళ్లిపోయాయో వాటిని రప్పించి, కొబ్బరి జీడీ మామిడి విరివిగా ఉండే ఈ ప్రాంతంలో వాటికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేస్తామని, మత్స్యకారుల కోసం జెట్టీలు నిర్మించి వలసలు అపుతామని, గంజాయి సాగు చేస్తున్న పక్కదారి పట్టిన యువత కు ఉపాధి అవకాశాల కల్పనకు, విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్మెంట్, పంచాయితీ నిధులు పక్కదారి పట్టకుండా సక్రమంగా వినియోగించేలా చర్యలు, పారిశ్రామిక ప్రాంతాల్లో సేఫ్టీ ఆడిట్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రక్షాళన ఇవ్వన్నీ తమకు అవకాశం ఇస్తే ఉత్తరాంధ్ర ప్రాంతానికి నెరవేర్చే హామీలు గా చెప్పారు

ప్రభుత్వ నిర్లక్షం అడుగడుగునా కనిపించే ఈ రోజుల్లో ఇవన్నీ ప్రభుత్వానికి కనపిస్తున్నా పట్టించుకోని ఏళ్లుగా పాతుకుపోయి ఉన్న సమస్యలు.

**కాలాలు, ఋతువులు మారుతున్నాయి**
**రోజులూ, గంటలు గడిచిపోతున్నాయి**
**మనం మారట్లేదు**
**యువతా మేలుకుంటే తీరు మార్చుకొని**
**మన భవిష్యత్తు కోసం పోరాడే జనసేనకు ఒక్క అవకాశం ఇద్దాం.**

- నారీస్వరం

## మూడు ముక్కలాట ముఖ్యమంత్రి

# రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూస్తున్నాడు

(మొదటిపేజీ తరువాయి)

**వ్యాపారాలు చేస్తూ పూర్తి స్థాయి రాజకీయ నాయకులెలా అవుతారు.**

ఎంత కాలం శ్రీకాకుళం, ఉత్తరాంధ్ర వెనుకబడ్డ ప్రాంతం అనిపించుకుంటాం.. ఎంత కాలం 50 శాతం వలసలు వెళ్లిపోతారు. రాజకీయ నాయకులెవరూ దీని గురించి మాట్లాడరు. నేను నిలబడదాం అంటే నాకు తోడుగా ఎవరూ నిలబడలేదు. బలంగా ఒక శాతం మాత్రమే నిలబడ్డారు. కానీ అది చట్ట సభల్లో ఎదిరించి నిలబడేంత సత్తా ఇవ్వలేదు. అయినా నేను నీరసపడిపోలేదు. అవమానపడలేదు. రెండు చోట్ల ఓడావని కించపరుస్తుంటే యుద్ధం తాలూకు గాయాలుగా తీసుకున్నాను. రణస్థలంలో మాటిస్తున్నా నా కడశ్వాస వరకు నేను రాజకీయాల్ని వదలను. మిమ్మల్ని వదలను.. దేశంలో పూర్తి స్థాయి రాజకీయ నాయకుడు ఎవరున్నారు. పూర్తి స్థాయి రాజకీయ నాయకుడు అంటే అతన్ని పార్టీ బాగా చూసుకోవాలి. లేదా వారసత్వంగా వచ్చిన ఆస్తులన్నా ఉండాలి. వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయాలు చేస్తూ మేము పూర్తి స్థాయి రాజకీయ నాయకులంటే ఎలా? కపిల్ సిబల్, చిదంబరం లాంటి వాళ్లు లాయర్లుగా ప్రాక్టీస్ చేస్తూ రాజకీయం చేస్తారు. నేను సినిమాలు చేయాలి. నాకు వేరే దారిలేదు. ఇప్పుడు అర్జెంటుగా వెళ్లి కాంట్రాక్టులు చేయలేను. కాంట్రాక్టులు చేస్తే పర్లేదు గాని.... సినిమాలు చేస్తూ రాజకీయాలు చేస్తే కుదరదు అంటే ఎలా? నా పని నేను చేసుకుంటూ నావంతు సమాజానికి నేనిచ్చే సమయం ఇది. డబ్బు అవసరం లేని రోజు వస్తే సినిమాలు వదిలేస్తా..

**మీ నాన్న శ్రీ రాజశేఖరరెడ్డినే ఎదుర్కొన్న వాడిని.**

ఉత్తరాంధ్రలో సమస్యలు ఏమున్నాయి? ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం ఏంటి? మన భవిష్యత్తుని ఎలా చూడాలి? మన భవిష్యత్తుని కాలరాస్తున్న శత్రువులు ఎవరు? మన కర్తవ్యం ఏంటి? ఒక పార్టీగా నేను చేయాల్సినవి ఏంటి? మా నాయకులు ఏం చేయాలి? అని చూస్తే.. రాష్ట్ర విభజన నుంచి ఈ రోజు వరకు జరిగిన సంఘటనలు అందరికీ తెలుసు. 2014 నుంచి సమీక్ష చేసుకుంటే.. విడిపోయిన రాష్ట్రం.. కూలిపోయిన ఆశలు... పూర్తి చేయని పోలవరం.. నిరుద్యోగులకు దక్కని ఉద్యోగాలు... ఉద్యోగులకి రాని జీతాలు.. రైతులకు అందని గిట్టుబాటు.. వృద్ధులకు అందని పింఛన్లు.. విద్యార్థులకు చెల్లించని ఫీజు బకాయిలు.. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉంది ఇది. వీళ్లు చేసిన అభివృద్ధి గుంతల మధ్యలో రోడ్లు.. వైసీపీ రంగులు వేసుకున్న ప్రభుత్వ కార్యాలయాలు.. బూతులు తిట్టి మంత్రులు.. బెదిరించే గూండాలు.. మన ఆస్తులు, పొలాల ఆక్రమణలు.. రెండు ముక్కలైన రాష్ట్రాన్ని మూడు ముక్కలు గా చేద్దామన్న కుతంత్రాలు.. ఈ మూడు ముక్కల ఆలోచనలు వైసీపీకి చాలా ఎక్కువ. ఇదో మూడు ముక్కల ప్రభుత్వం.. ఈయనో మూడు ముక్కల ముఖ్యమంత్రి, ఏదైనా మాట్లాడితే దత్తపుత్రుడంటాడు. నోటిదాకా నాకు చాలా మాటలు వస్తాయి. తిట్టాలనిపిస్తుంది. మూడు ముక్కల ముఖ్యమంత్రికి రణస్థలం నుంచి చెబుతున్నా.. మీ నాన్న రాజశేఖరరెడ్డినే ఎదుర్కొన్నవాడిని గుర్తు పెట్టుకో.. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పంచెలూడేలా తరిమికొట్టండని పిలుపునిచ్చా. అది సరదాగా చెప్పలేదు. ఆ తర్వాత నా మీద దాడులు. భయపెట్టడాలు. స్టేజీలు కూల్చేయడాలు. నన్ను నా కుటుంబాన్ని చంపిస్తామని బెదిరింపులు. అవన్నీ పడి వచ్చా. నేను వీటికి భయపడను.

**నేను యుద్ధం చేస్తానంటే చేస్తా..**

మాట్లాడితే మూడు పెళ్లిళ్లంటావు. ఓ మూడు ముక్కల ముఖ్యమంత్రి నేను మూడుసార్లు విడకాలు ఇచ్చి మళ్లీ పెళ్లి చేసుకున్నా. ఆ కాయ్ రాజా కాయ్ బ్యాచ్ ఉంటుంది. ఆటీన్ రాజాలు డైమండ్ రాణీలు ఉంటారు. ఈ మూడు ముక్కల ముఖ్యమంత్రికి ఓ ఢంకా పలాసు సలహాదారు. ఇలాంటి సన్నాసి చేతకాని మూడుముక్కల ప్రభుత్వం, వారి ప్రతినిధులు సన్నంటుంటే నేను అన్నింటికీ తెగించిన వాడిని. నేను నా దేశం.. నా సమాజం అనుకున్నా. నేను సున్నితమైన వ్యక్తిననుకుంటున్నారేమో, నాకలాంటి భయాలు లేవు. చాలా చిన్న వయసులో తీవ్రవాద ఉద్యమాల వైపు వెళ్తేనే న్యాయం జరుగుద్దని మదనం చేసి వెళ్లకుండా ఆగిపోయా. నా తెగింపు ఇప్పుడూ అలాగే ఉంది. అన్యాయం జరిగితే చిరాకు. మాట్లాడితే ప్యాకేజీ అంటారు. మీరు మర్యాదగా మాట్లాడితే నేను మర్యాదగా మాట్లాడుతా.. లేదంటే చెప్పులు తీసి కొడతానని చెప్పా. ఒక్కసారి. రణస్థలం నుంచి మళ్లీ చెబుతున్నా.. నా చేతికి అందుబాటులో వచ్చి నువ్వు ప్యాకేజీ అను నేను ఏం చేస్తానో చెబుతా, మా జనసైనికుడి చెప్పు... మా వీర మహిళ చెప్పు తీసుకుని కొడతా. నాకు పోలీసు కేసులు, జైళ్లు పని చేయవు.. సంబరాల రాంబాబు ఉంటాడు. చాలా తెలివిగా సర్వస్వం తెలిసినట్టు మాట్లాడుతాడు. ఈ పిచ్చి కూతలు ఆపిసి పని చూడండి. నేను యద్ధం చేస్తానంటే చేస్తా. సరదాగా చెప్పను. నేను రెడీ.. నేను పారిపోను.. బతికున్నంత వరకు యుద్ధం చేస్తాను. మాట్లాడే ఎవర్నీ నేను మర్చిపోను. మీరు సంస్కారవంతంగా మాట్లాడితే నా అంత సంస్కారవంతుడు ఉండడు. మీరిలాంటి వెధవ వేషాలేస్తే ఎలా అడ్డుకట్టవేయాలో నాకు తెలుసు.

**కులాల మధ్య చిచ్చుపెట్టి గెలవను**

మట్టిపాత్రలో అన్నం పెడితే తింటా.. అన్నం లేకపోతే పస్తులుంటా.. సినిమాలు లేకపోతే మూసుకు కూర్చుంటా.. విజయాలు వస్తే పొంగిపోయి అవిజయాలు వస్తే కుంగిపోను. నేను నా నేల కోసం వచ్చా.. మాట్లాడితే కాపులు నన్ను నమ్మకూడదంటున్నారు. నేను కులనాయకుడ్ని కాదు. నేను ఒక కులం కోసం వచ్చిన వాడిని కాదు. నా ఆంధ్రప్రదేశ్.. నా తెలంగాణ.. నా దేశం.. నా తెలుగు ప్రజల బాగు కోసం వచ్చా. నా కాపు కులం మాత్రమే బాగుండాలని కోరుకోలేదు. అందరూ బాగుండాలని కోరుకున్నా. ఆంధ్రప్రదేశ్, తెలుగు ప్రజల గురించి మాట్లాడతాను తప్ప ఏ రోజు కుల ప్రయోజనాల గురించి మాట్లాడలేదు. కులాల ఐక్యత అన్నానంటే ఒక కులాన్ని పెంచడానికి కాదు. వైసీపీ వాళ్లు ఒక్క కులానికి చేసుకుంటున్నారు. ఒక్క కులంతో పదవులన్నీ నింపేసుకుంటున్నారు. నా వరకు నేను నా కులం నా పక్కన నిలబడకపోతే ఓటమికి సిద్ధం తప్ప కులాల మధ్య చిచ్చుపెట్టి గెలవను.

**ఆయనకు ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ అంటే ఇష్టం**

పొద్దున్నే పథకం కింద డబ్బులు ఇస్తా.. సాయంత్రం సారాయి కింద పట్టుకుపోతా.. అలాంటి ప్రభుత్వం కావాలా. నవరత్రాలన్నాడు ఈ మూడు ముక్కల ముఖ్యమంత్రి. ఆయనకి ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ ఇష్టమంట. లాల్ బహదూర్ శాస్త్రి, లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ లాంటి వ్యక్తులు, నేతాజీ లాంటి వ్యక్తులు నేను చేసింది తప్పు అంటే భరిస్తా.. జైలుకి వెళ్లి వచ్చిన ఖైదీ నంబర్ 6093 కూడా నా గురించి మాట్లాడితే ఎలా? డీజీపీ గారు మీరు శాల్యుట్ కొడుతుంది ఖైదీ నెంబర్ 6093కి, ముఖ్యమంత్రికి కాదు. నా మీద ఇంటిలిజెన్స్ పెట్టకండి డబ్బులు వృధా. మీ గురించి ఏమనుకుంటున్నానో సభలోనే చెబుతా. మీ ఇంటిలిజెన్స్ ఐజీ గారికి వ్యక్తిగతంగా తెలుసు, ఆయన్ని అడగండి. నేను అన్నింటికీ తెగించిన వాడిని. గుర్తుపెట్టుకోండి. మేము ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని తీసేస్తాం.. వలసలు ఆపుతాం.. అభివృద్ధి చేస్తాం.. ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.. పరిశ్రమలు వచ్చేలా చేస్తాం.. మత్స్యకారులు గుజరాత్, చెన్నై తీరాలకు వెళ్లకుండా ఇక్కడే జెట్టీలు నిర్మిస్తాం... పాకిస్థానీ జైళ్లలో మగ్గకుండా అక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా చూస్తాం.

**సలహాలు ఇచ్చేవాడు సజ్జల అయితే సర్వం నాశనమే**

నేను మీ కోసం తిట్లు తింటున్నా.. మీ బిడ్డల భవిష్యత్తు కోసం తిట్లు తింటున్నా. కోట్లాది రూపాయిల టాక్సులు కడుతున్న నన్ను డబ్బులు తీసుకున్నానని ఈ వెధవలు మాట్లాడితే ఈ సారి మీ చెప్పులతో కొట్టండి. ఉత్తరాంధ్రలో సగటు జీవన ప్రమాణం 60 సంవత్సరాలు. 95 శాతం మందికి రక్తహీనత ఉంటుంది. ఉద్దానం ప్రాంతంలో మంచినీటి కాలుష్యం.. పారిశ్రామిక కాలుష్యం ఉంది. దాని గురించి మాట్లాడేవారు లేరు. మీరు జనసేనను నమ్మి మీ తల్లిదండ్రులతో మాట్లాడండి. అధికారం కంటే మీ జీవితాలు బాగుండాలని నిలబడే వాడిని నేను. అధికారం లేకపోయినా ఉద్దానం కోసం నిలబడ్డాం. బోస్టన్ నుంచి డాక్టర్. జోని తీసుకువచ్చాం. 396 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉన్న నేల ఇక్కడ ఎన్ని జెట్టీలు నిర్మించొచ్చు. ఎందుకు చేయరో ఆలోచించండి. రణస్థలంలో 18 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థిని చంపేశారు. 2021లో జనవరి 7న అనుమానాస్పద రీతిలో చనిపోత ఇప్పటి వరకు పోస్టుమార్టం రిపోర్టు ఇవ్వలేదు. రాజీ కోసం బేరాలు మాట్లాడుతున్నారు. ఆ విద్యార్థి తల్లికి దోషులకు శిక్షపడేలా. చేస్తానని మాటిస్తున్నా. మా ప్రభుత్వాన్ని తీసుకురండి. ఈ కేసు విషయమై మంత్రి దగ్గరకు వెళ్తే మూడు బస్తాలు బియ్యం ఇస్తా తీసుకెళ్లమన్నాడు. 'ఇది కడుపు మండే విషయం కాదా? ఇలాంటి వాళ్లని ఇంకోసారి గెలిపిస్తారా? సరైన రాజు లేకపోతే సగం రాజ్యం నాశనం అవుతుంది. సలహాలు ఇచ్చేవాడు సజ్జల అయితే సంపూర్తిగా నాశనం అయిపోతుంది.

**ఉత్తరాంధ్ర ఆస్తులు తాకట్టు పెడుతుంటే ఎందుకు మాట్లాడరు.**

వైసీపీ నాయకులు ప్రజాస్వామ్య కంటకులు. మేమే ఉండాలని ఆలోచన చేసేవాళ్లు. ఇది ఒక కులం సొంతం కాదు, వైసీపీ సొంత కంటే కా మూడు ముక్కల ముఖ్యమంత్రి సొంతం కాదు. మనం మేల్కోకపోతే.. మన హక్కుల్ని పరిరక్షించుకోకపోతే మీ జీవితాలు ఇలాగే ఉంటాయి. మీకు ఉపాధి అవకాశాలు రావు. మీ కోసమే చెబుతున్నా. మీ కోసం నేను

**ప్రాణత్యాగానికి సిద్ధం..**

ప్రత్యేక రాష్ట్రం ఉత్తరాంధ్ర మా డిమాండ్ అని వైసీపీ నాయకులు అంటున్నారు. ప్రతి నాయకుడు మీ ఊరిని ఒక ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించేసుకోండి. ఎవరూ అడగరు. 25 జిల్లాలను 25 రాష్ట్రాలుగా ప్రకటించేసుకోండి. మీరు మీ కుటుంబ సభ్యులు పాలించేసుకోండి. ప్రజలంతా మీకు బానిసలుగా బతుకుతారు. విభజన సమయంలో స్టీల్ ప్లాంట్ కోసం గనులు ఎందుకు లేదు. మీకు పదవులు లేకపోతే రాష్ట్రాన్ని దేశాన్ని ముక్కలు చేసేస్తారా? మీరు చేస్తుంటే మేము చూస్తూ ఊరుకుంటామా? రాష్ట్రాలను, దేశాలను ముక్కలు చేస్తామంటే మిమ్మల్ని ముక్కలుగా కొడతాం. ఉత్తరాంధ్ర మీద ప్రేమ ఉంటే 1280. 70 ఎకరాలు విస్తీర్ణం ఉన్న ఆస్తుల్ని తాకట్టు పెట్టిస్తే ఆ రోజు మీ ప్రేమ ఏమైంది శ్రీ ధర్మాన ప్రసాదు గారు. రూ.2954 కోట్ల విలువైన ఆస్తిని తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు చేసినప్పుడు ఏమైంది ఉత్తరాంధ్ర మీద ప్రేమ. ఉత్తరాంధ్ర నుంచి ఎక్కువ మంది సరిహద్దుల్లో యుద్ధాలు చేస్తారు. వారికి ప్రభుత్వ స్థలం ఇస్తే ఆ స్థలాలను కాజేసిన మహానుభావులు. మీరు ఉత్తరాంధ్ర గురించి మాట్లాడుతారు. ఉత్తరాంధ్ర రాష్ట్రం ఇస్తే అప్పడంలా మింగేయరూ.

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి మీ చరిత్రంతా తెలుసు**

ఆంధ్రప్రదేశ్, విశాఖ పేరు ఈ మధ్య అరకు గంజాయికి ఫేమస్ అయ్యింది. శీలావతి అనే క్వాలిటీ గంజాయి దొరుకుతుంది. చాలా మత్తుగా ఉంటుంది నోటికి వచ్చింది మాట్లాడ వచ్చు మన సంబరాల రాంబాబు లాగా అని చెప్పుకుంటున్నారు. మాట్లాడుతుంటే వ్యక్తిగతంగా విమర్శిస్తారు. నేను వ్యక్తిగతంగా విమర్శించాలంటే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నప్పటి నుంచి మీ చరిత్ర నాకు తెలుసు. ఆయన సన్నిహితులు కూడా నాకు తెలుసు.. ఈ మహానుభావుడి వ్యవహారాలు మొత్తం వినేవాడిని. వ్యక్తిగత జీవితాలు మాట్లాడాలంటే నేను మీకంటే మహానుభావుడ్ని. మీరంతా నా గురించి మాట్లాడితే రణస్థలం నుంచి చెబుతున్నా మీకు యుద్ధమే. ఉంటే ఉంటాం పోతే పోతాం. గెలిస్తే గెలుస్తాం.. ఓడిపోతే ఇంకోసారి ఓడిపోతాం.

**ఉద్యోగం కోసం మీరు జీవితాంతం ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందా?**

మీకివ్వని ఉద్యోగాల కోసం వాళ్లు జీతాలు తీసుకుంటున్నారు. సంబరాల రాంబాబు, ఐటీ మంత్రి పేరు గుర్తు లేదు. పరీక్షల పేరిట నిరుద్యోగుల్ని నిలువుదోపిడి చేయడం మానాలని ఉత్తరాంధ్ర యువత కోరారు. నిరుద్యోగుల దోపిడీని కుంభకోణంగా భావించాలని మెమొరాండం ఇచ్చారు. వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తుపై భయాన్ని తొలగించాలి. గ్రామాల్లో ఉన్న మట్టిలో మాణిక్యాల్ని భారతరత్నాలుగా మార్చే ప్రణాళిక రూపొందించాలి. ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు బ్లైండ్ క్రికెట్ ఆడారు. మీరు కొదమ సింహాలు.. గ్రామ సింహాలు మిమ్మల్ని పాలిస్తున్నాయి. ఊరకుక్కలు మాట్లాడుతుంటే మౌనంగా ఉంటే ఎలా? మీరు ధైర్యంగా నిలబడితే బంధించి ఉంచిన జైలు గోడలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటే చాలదు... మీరు రోడ్ల మీదకు వచ్చి కార్మికులకు అండగా నిలబడండి. మీ గొంతును నేను ప్రధాన మంత్రి దగ్గరకు, అమిత్ షా దగ్గరకు తీసుకువెళ్తా. రాష్ట్రాన్ని బాగు చేయమని కోరతా. మీరు పట్టుమని పది మందిని గెలిపించి ఉంటే మీకోసం బలంగా సభల్లో పోరాడే వాడిని. ఇవ్వలేదు కాబట్టి. ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నాను. రెండు చోట్ల ఓడిపోయినోడని డైమండ్ రాణి రోజు కూడా మాట్లాడుతుంది. యువత కోసం డైమండ్ రాణీతో కూడా తిట్టించుకోవడానికి సిద్ధం. ఉత్తరాంధ్ర నేతలు మట్టి, ఇసుక కూడా తినేశారు. మీరు మీ నాయకులకు భయపడకండి. కేసులుకు భయపడవద్దు. భరించండి. తిడు తున్నా నేను మీ కోసమే భరిస్తున్నా.. బీమానాయక్ సినిమా ఆపితే రూ. 30 కోట్లు నష్టం వస్తే నేను భరించలా? స్వాతంత్రం నా జన్మహక్కు. ప్రజాస్వామ్యం నాది. నేను ఈ దేశంలో పౌరుడ్ని నువ్వు ముఖ్యమంత్రివైతే నేను సామాన్యుడిని.. నోటికి వచ్చిందల్లా నాగకు బాధ్యతగా మాట్లాడు. ముందు పేపర్లు చూసి. చదవడం మానేయండి. మేము ఫ్యాక్షన్ లీడర్లం బాంబులేస్తామంటే మేము చూస్తూ కూర్చుంటామా? పోలీసుల్ని పెట్టి తన్నించేస్తే తన్నించుకుంటామా? కేసులు ఎంత మంది మీద పెడతావు. పులివెందుల నుంచి కిరాయి సైన్యాన్ని తెస్తామంటే తీసుకురా? మెరిసే మెరుపు కూడా రెండో క్షణంలో ఉండదు. సద్దాం హుస్సేన్ నుంచి గడాఫీ వరకు చరిత్రలో ఎంత మందిని చూశాం. ప్రజాసంకల్పానికి వ్యతిరేకంగా వెళ్లిన ఇందిరాగాంధీ కూడా పరాజయం పాలయ్యారు. ఆవిడ జైలుకి వెళ్లాల్సి వచ్చింది. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు ఇలాంటి సైకో పాత్‌ల మాటలు ఎలా వింటున్నారో తెలియదు. అ సందర్భంగా నవ్వుతాడు అది సైకో పాత్ లక్షణం.

**చంద్రబాబు నాయుడుతో ఏం మాట్లాడావంటే...**

గత ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో 6.95 శాతం ఓట్లు వచ్చాయి. అవన్నీ ఒక్క చోటే వచ్చి ఉంటే ఈ రోజు జనసేన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉండే వారు. ఇచ్ఛాపురం గెలిపిస్తే జనసిన ఎమ్మెల్యే ఉండే వారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను.. అంటే.. ఓటు చీలడం వల్లే ఆ పార్టీ టెక్నికల్‌గా గెలిచింది. చంద్రబాబు నాయుడుతో మాట్లాడితే బేరాలు కుదిరిపోయాయని పిచ్చి కూతలు కూస్తున్నారు. నేనలాంటి వాడిని కాదు. రూ.25 కోట్ల టాక్సు కట్టే సత్తా ఉన్న వాడిని, విశాఖలో ఆపినప్పుడు మన కోసం వచ్చారు. సానుభూతి తెలపడం మా బాధ్యత. మాట్లాడితే రెండున్నర గంటలు ఏం మాట్లాడారు అని అడుగుతున్నారు. మొదటి పది నిమిషాలు బాగున్నారా.. అంటే బాగున్నారా అని పలుకరించుకున్నాం. 11వ నిమిషం నుంచి పోలవరాన్ని చేసి ఇరిగేషన్ మంత్రి సంబరాల రాంబాబు గురించి 23 నిమిషాల రెండు సెకన్లు. మాట్లాడుకున్నాం. తర్వాత సన్నాసి ఐటీ మంత్రి రాష్ట్రాన్ని 15వ స్థానంలో పెట్టిశాడు ఏంటని 18 నిమిషాలు మాట్లాడుకున్నాం. శాంతి భద్రతల గురించి 35 నిమిషాలు మాట్లాడుకున్నాం. మళ్లీ టీ ఇచ్చారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఎలా ఉండాలి అనేది మాట్లాడుకున్నాం. చివరిగా వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వం అని చెప్పా. వైసీపీ అద్భుతంగా పాలిస్తుంటే నేను గొంతెత్తేవాడిని కాదు. బాగా పాలిస్తుంటే చప్పట్లు కొట్టి వాడిని. ప్రజల్ని బాధిస్తుంటే ఎదురుతిరుగుతాం. గతంలో టీడీపీని తిట్టావుగా అంటే ఇంకా ఏం విధానాలు మిగిలి ఉన్నాయి. సర్దుకుపోక తప్పదు.

వివరాలు 7 లో ...

# ఏలూరు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే ఆళ్ల నాని

**- జనసేన ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు**



**ఏలూరు, (జనస్వరం) :** 3 సార్లు శాసనసభ్యుడిగా ఏలూరు నియోజకవర్గంలో గెలిచిన ఆళ్ళనాని చేసిన అభివృద్ధి శూన్యమని రెడ్డి అప్పల నాయుడు విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో మూడున్నర సంవత్సరాలు వైయస్సార్ ప్రభుత్వం చాటుతున్నప్పటికీ కూడా ఏ విధమైన అభివృద్ధి లేదని, ఇదే శాసనసభ్యుడు, వైద్య ఆరోగ్య శాఖమంత్రిగా, డిప్యూటీ సీఎంగా ఉండి ఏలూరులో 10 శాతం అభివృద్ధి నోచుకోలేని పరిస్థితుల్లో ఉందన్నారు. ఒక వైపున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎప్పటినుండో చెబుతున్నప్పటికీ కూడా ఆ డ్రైనేజీని శుభ్రపరిచిన దాఖలాలు లేవని, జిల్లా కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ హాస్పటల్‌లో సరైన నియామకాలు లేవని,టెక్నీషియన్ లేరు పేషెంట్లకు కడుపునొప్పి వస్తే విజయవాడకు పంపించే పరిస్థితుల్లో జిల్లా కేంద్ర ఆస్పత్రి అధ్వాన్నంగా తయారయిందన్నారు. మెడికల్ కాలేజీలు కడుతున్నామని శంకుస్థాపన చేశారు.. మెడికల్ కాలేజ్ కట్టె పరిస్థితి లేదన్నారు. ఒకవైపున టీడ్కో ఇళ్లకు మూడున్నర సంవత్సరాలు అయింది. 80 శాతం ఇళ్ళు కూడా పూర్తికాలేదు. శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఆళ్ల నానికి ఓటు వేసిన పేదవాళ్ళని వేదివేసినట్లుగా ఊరికి ఎనిమిది తొమ్మిది కిలోమీటర్ల దూరంలో అది కూడా లోటట్టు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు. పేదవాళ్లందరూ ఊరికి దూరంగా ఉండాలని ఆలోచనతోనే ఈ శాసనసభ్యుడు పరిపాలన ఉందన్నారు. ఏలూరులో ఉన్న ఒకే ఒక్క ఇండస్ట్రీ జూట్ మిల్ 2500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఉన్న ఆ ఒక్క జ్యూట్ మిల్లు మూత పడిపోతే కనీసం ఎమ్మెల్యేగా ఉండి ఎందుకు నోరు విప్పని లేకపోతే ఎందుకు అని ప్రశ్నిస్తున్నాం. ఒక్క ఇండస్ట్రీ తీసుకొచ్చిన దాఖలాలు లేవు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి ఏలూరు నియోజకవర్గ ప్రజలకు నువ్వు ఏమి చేసావని అడుగుతున్నాము. ఎందు కంటే ఈరోజున శవాల మీద డబ్బులు ఏరుకునే ప్రక్రియను కూడా ఈ ప్రభు త్వం తీసుకొచ్చింది. తీర్మానం నంబర్ 53వ జీవో ఏదైతే మున్సి పల్ కార్పొరే షన్‌లో డిసెంబర్ 13వ తేదీన చేసినటు వంటి దుర్మార్గపు చర్యలు కూడా చూస్తున్నామన్నారు. అంటే ఏలూరులో ఇక ఏ మనిషి జీవించే పరిస్థితి లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. ఈ సందర్భంగా ఏలూరుని అన్ని రకాలుగా నాశనం చేసిన చరిత్ర ఒక్క ఆళ్ళనానికి దక్కుతుందని మేము ఘాటుగా చెబుతున్నామని రెడ్డి అప్ప ల నాయుడు అన్నారు. ఏలూరులో మీకు మూడుసార్లు అవకాశం ఇచ్చారు. మీరు మూడు సార్లు శాసనసభ్యుడిగా గెలుపొందారు. డిప్యూటీ సీఎంగా, వైద్య ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. మీరు ప్రజలకు ఎక్కడ కూడా అందుబాటులో లేరు. ప్రజలే కదా మీకు ఓట్లు వేసింది. కానీ వాళ్లను తాకితే పాపం అన్నట్లుగా ప్రజలను వెలివేసి ప్రజలను దూరంగా తిప్పుకొని తిరిగే పరిస్థితిలో మీరు ఉన్నారన్నారు. మీ ప్రభుత్వంలో అన్ని రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయని రెడ్డి అప్పలనాయుడు ఆరోపించారు. స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసేశారు. ఒక కార్పొరేటర్, ఒక సర్పంచ్, ఒక ఎంపీటీసీ పని చేయడానికి లేదు. వ్యవస్థలు అన్నిటిని నిర్వీర్యం చేసి మొత్తం నాశనం చేసిన ఘనత ఏదైనా ఉందంటే అది వైయస్సార్ ప్రభుత్వానికి ఏలూరులో ఆళ్ల నానికి దక్కుతుందని రెడ్డి అప్పల నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇందిరమ్మ కాలనీలో ఈరోజుకి కూడా రోడ్లు లేవు. డ్రైనేజీ లేదు. మంచినీటి సౌకర్యం లేదు. ఇన్ని సమస్యలు ఉండి కూడా దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ఆళ్ల నాని వ్యవహరిస్తున్నారు. కొత్తూరులోని ఇందిరమ్మ కాలనీ, వైయస్సార్ కాలనీ, మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ, పాలగూడెంలో ఉన్న ఇందిరమ్మ కాలనీ ఈ ప్రాంతంలో రోడ్లు వేయించి రక్షణ కల్పించాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. 2500 ఇల్లును ఇచ్చామని అట్టహాసంగా చెబుతున్నటువంటి లక్ష్మీపురంలో 8,9 కిలో మీటర్ల దూరంలో గాని పోణంగిలో గాని ఒక ఇల్లు కూడా నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పటికైనా నిన్ను గెలిపించిన ఏలూరు ప్రజలకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత నీపైన ఉందని ఆళ్ళ నానికి గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో కావలసిన కనీస వసతులు, సిబ్బందులు, డాక్టర్లు, నర్సులు, వాళ్లను ప్రమోట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జనసేన పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా ప్రజలకు పనిచేయాలని వైయస్సార్ పార్టీ, వైఎస్ఆర్ ప్రభుత్వానికి ఏలూరు జనసేన పార్టీ నుండి తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు.

# సీఎం జగన్ పాలన భరించలేకపోతున్నాం

**- సీఎం జగన్ పాలనలో సామాన్యుల జీవితాలు అతలాకుతలం**

**- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు. పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్**



**విజయవాడ, (జనస్వరం) :** యువశక్తి భారీ బహిరంగ సభను విజయవంతం చేసే ప్రచార కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో రెండవ రోజు సోమీ గోవింద్, రెడ్డిపల్లి గంగాధర్ల ఆధ్వర్యంలో వించిపేట సిఎస్ఐ చర్చ్ సెంటర్ వద్ద ప్రారంభమై, రామాలయం కొండ ప్రాంతం, అబ్దుల్ ఖాదర్ వీధి, మహాలక్ష్మి గుడి వీధి ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతన వెంకట మహేష్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతున్న సందర్భంలో స్థానిక ప్రజలు మహేష్ వద్ద అనేక సమస్యలను ప్రస్తావించినారు నెలకు ఇచ్చే పెన్షన్లు నుండి చెత్త పన్నును మినహాయించే వాలంటీర్లు ఇస్తున్నారని ఇంత కన్నా దారుణం ఏముందని, అనేకమంది పదవీ విరమణ చేసిన ఉద్యోగస్తులు నేటికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడం లేదని, కార్పొరేషన్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా మా సమస్య పరిష్కారం కావడం లేదని, కొన్ని సందర్భాల్లో తినడానికి కూడా తిండి ఉండడం లేదని, ఉద్యోగాలు లేక పిల్లలు ఇబ్బందులు పాలవుతున్నారని అనేకమంది తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, పన్నులు, కరెంటు బిల్లులు కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని, జగన్ పాలనలో సామాన్యులు బతకలేరని ఒక్క అవకాశం ఇచ్చి పెద్ద పొరపాటు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి సంక్షేమం కేవలం పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని, రాష్ట్రంలో అరాచక పాలన పోయి అభివృద్ధి సంక్షేమ పాలన రావాలంటే పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని, యువశక్తి కార్యక్రమం తర్వాత రాష్ట్ర రాజకీయాలు పూర్తిగా మారిపోతాయని, రాష్ట్రంలో పెట్టుబడులు పరిశ్రమలు రాక సేవా రంగం కనీస స్థాయిలో కూడా విస్తరించకపోవడం వలన రాష్ట్రంలో యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని యువత భవిష్యత్తు బంగారమయం కావాలన్నా రాష్ట్రంలో పెట్టుబడులు పరిశ్రమలు రావాలన్నా వలసలు ఆగాలన్న అది కేవలం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పల్లంటి.అది, బంగారు.శ్రీనివాస్, చొక్కాకుల. కిషోర్, బౌరిశెట్టి.అర్జున్ కుమార్, తుపాకుల.చిన్నబాబు, వద్దది.రామకృష్ణ, సయ్యద్ ముబీనా, మల్లెపు విజయలక్ష్మి, పొట్నూరి శ్రీనివాసరావు, ఏలూరు సాయి శరత్, ఆకుల రవిశంకర్, ముద్దాన స్టాలిన్ శంకర్, బొమ్ము రాంబాబు, కొరగంజి వెంకట రమణ, వేవిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికకు స్థలం కేటాయించాలి

**కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**




**విజయనగరం (జనస్వరం) :** మెరకముడిధాం గ్రామంలో 400 ఇళ్లు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు నివసిస్తున్నారు. స్మశానవాటిక లేక చెరువు గట్టుపై చనిపోయిన వారిని పూడ్చడం జరుగుతుందని జనసేన నాయకులు, దళిత సత్తా రాష్ట్ర అధ్యక్షుడు రేగిడి లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలంలో దారిలేక ఇబ్బందిగా ఉందని అందుకనే స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని విజయనగరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యకు పరిష్కారం తొందరగా చూపాలని కోరారు.

## ప్రజల స్వేచ్ఛను కాలరాస్తున్న వైసీపీ : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 238వ రోజున 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఆటో స్టాండ్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎల్లకాలం అధికారం ఒక్కరికే ఉండదని, ప్రజాసంక్షేమం, సమాజాభివృద్ధిని బట్టి ప్రజలు అధికారంలో ఉండే పార్టీలకు మరలా అధికారం అందిస్తారని కానీ నేడు రాష్ట్రంలో వైసీపీ ఈ విషయాన్ని మరచి నియంతృత్వ ధోరణిలో వెళ్తూ ప్రజలపై ఉన్మాదంగా ప్రవర్తిస్తోందని అన్నారు. నిరంకుశ పాలనకు సూచికగా జీవో 1 లాంటివి తీసుకురావడం, ప్రజాస్వామ్యానికి తిలోదకాలిచ్చి పోలీసులచే బ్యూరోక్రాట్ పాలన సాగించడం, ప్రతి 50 ఇళ్ళకు వాలంటర్ల పేరుతో ప్రజల మీద నిఘా పెట్టి ప్రభుత్వ తీరుపై వ్యతిరేకంగా ఉన్నవారిని వేధింపులకు గురిచేయడం పలు ఉదాహరణలు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వ ఈ విధమైన తీరుతో ప్రజల్లో అభద్రతాభావం పెరిగిపోతోందని, ప్రజల స్వేచ్ఛను వైసీపీ కాలరాస్తోందని అన్నారు. పవనన్న ప్రజాబాటలో ఏ ఇంటికి వెళ్తున్నా ఈ ప్రభుత్వ దూరగతాలను, అణచివేత ధోరణి గురించి ప్రజలే తమకు వివరిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టడం ఖాయమని తెలిపారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్‌పై ఎంతో నమ్మకంతో ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో గెలిచేది తామేనని, ప్రజలు స్వేచ్ఛగా బ్రతికే అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్జి కుక్కలన్నీ జనసేన మీద పడ్డాయి

**ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుని కలిసి మొన్న కుప్పంలో ఆయన మీద జరిగినటువంటి, ప్రజాస్వామ్యం మీద ఏ విధంగా దాడులు జరుగుతున్నాయి. ఈ విషయాలు అన్నింటి మీద పవన్ కళ్యాణ్ వెళ్లి చంద్రబాబు నాయుడును కలిశారో లేదో గాని ఈ గజ్జి కుక్కలన్నీ మీద పడిపోయాయి. వాళ్ళకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నుండి హెచ్చరిస్తున్నాం. చంద్రబాబు నాయుడు ఏమి పాకిస్తానీ నాయకుడు కాదు. ఆంధ్రప్రదేశ్లో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినటువంటి వ్యక్తి. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూడా! మరి ప్రతిపక్షం మీద దాడులు చేయటం మీద, ఒకరికొకరు ప్రజాస్వామ్యం మీద సపోర్ట్ చేసుకోవాల్సిన బాధ్యత ఉంది కాబట్టి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది కనుక ఈ రాష్ట్ర సంపదని దోపిడీదారులకు, లూటీ దారులకు వెళ్లకుండా రక్షించి ప్రజలకు అందించేటటువంటి బాధ్యత ఉంది కాబట్టి ప్రజాస్వామ్య బద్ధంగా ఒక పార్టీ అధ్యక్షుడిని కలిశారే తప్పించి ఏమీ లేకుండానే ఈ గజ్జి కుక్కలన్నీ అప్పుడే మీద పడి రెక్కే పరిస్థితుల్లో ఈరోజున పోస్టింగులు పెట్టి అనేక రకాలైనటువంటి రాద్ధాంతాలు చేస్తున్నాయని ఇది సరైన విధానం కాదని రెడ్డి అప్పల మండి పడ్డారు. ఈరోజున ప్రజా సంఘాలను కానీ, ప్రతిపక్షాలను కానీ మాట్లాడనివ్వకుండా వారి గొంతు నొక్కి వారి పైన దాడులు చేస్తూ కేసులు పెడుతూ అనేక రకాలుగా ప్రజలను, ప్రజాసంఘాలను, ప్రజా ప్రతినిధులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎవర్ని మాట్లాడనివ్వకుండ నియంత్రించేటువంటి ప్రక్రియను వైయస్సార్ పార్టీలో జరుగుతున్నందుకు ఈరోజున కక్షగా ఆయన కుప్పంలో జరిగిన విషయం మీద తన సొంత నియోజకవర్గానికి వెళ్లకుండా అడ్డుకునేటటువంటి ప్రయత్నం చేసినందుకు ఈ రోజున హైదరాబాద్ లో ఉన్నారు కనుక వెళ్లి చంద్రబాబు నాయుడుని కలిశారన్నారు. దీనిని కూడా వైసీపీ రాజకీయం చేస్తూ మరో లాగా ఆయన ఏదో పాకిస్తాన్ వ్యక్తి లాగా, పాకిస్తాన్ కి ఇండియాకి గొడవల ఉన్నాయి. పాకిస్తాన్ వ్యక్తిని కలవడం ఏంటి అన్నట్టుగా ఈరోజున ఈ గజ్జి కుక్కలన్నీ కూడా మీద పడి రెక్కే పరిస్థితి ఉన్నాయి. దీనిని తీవ్రంగా జనసేన పార్టీ తరపు నుంచి ఖండిస్తున్నామని జనసేన పార్టీ నుండి మేము కూడా ఆయనకి సంఘీభావాన్ని తెలియజేస్తున్నామన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి వచ్చిన పెన్షన్ ఇవ్వలేదని ఎంపిడిఓ ఆఫీసు ఎదుట వంటావార్పు




జగ్గంపేట (జనస్వరం) : కిర్లం పూడి మండలం వేలంక గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను వికలాంగులైన బాధితులకు అందనీయ కుండా, వచ్చిన పెన్షన్ సొమ్మును వెనక్కి పంపించిన వైయస్సార్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకొని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పట్ల ఆయనకున్న తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర డిమాండ్ చేశారు. మండల కేంద్రం కిర్లం పూడిలో వేలంకలో జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ పెన్షన్లు కోల్పోయిన బాధితులకు మద్దతుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఎదురుగా జనసేన పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన వంటావార్పు కార్యక్రమంలో సూర్యచంద్ర తన సతీమణి అయినా పాఠంశెట్టి శ్రీదేవితో పాల్గొని వైయస్సార్ పార్టీ నాయకులు అనుసరిస్తున్న దురాలోచన విధానాలపై విరుచుకుపడ్డారు. వాస్తవంగా చెప్పాలంటే జనవరి 1న జరిగిన ఈ అన్యాయాన్ని మండల అభివృద్ధి అధికారి బి. సతీష్ బాబు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ, అవతల ఉన్నది అధికారపక్షం కావడం వల్ల ఎంపీ డీవో బాధితులకు ఏ విధమైన న్యాయం చేయలేకపోవడం దారుణం. అందు చేతనే నియోజకవర్గ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర తెల్లవారేవరకు జనసైనికులతో ఎంపీడీవో కార్యాలయం వద్దనే నిరీక్షించి మంగళవారం ఉదయం వంటావార్పు కార్యక్రమానికి సంసిద్ధమయ్యారు. అన్నదే తడవుగా వంట సామాగ్రిని తెప్పించి జనసేన నాయకులు సమక్షంలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా వంటావార్పుకి శ్రీకారం చుట్టి వైయస్సార్ పార్టీ నాయకులపై ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం అని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, లేదా స్థానిక శాసన సభ్యుడైన ఎక్కడైనా మాట్లాడితే పార్టీలకతీతంగా పార్టీలకతీతంగా అంటున్నారే తప్ప అది క్షేత్రస్థాయిలో వారి పార్టీ కార్యకర్తలు అనుసరించడం లేదన్న సంగతి గుర్తించుకోవాలని ఆయన హితవు పలికారు. అలా కాకపోతే ముఖ్యమంత్రిగా లేదా ఎమ్మెల్యేగా మీరు వికలాంగులకు వృద్ధులకు మంజూరు చేసిన పెన్షన్ తాలూకా సొమ్మును ఎవరో గ్రామ స్థాయి నాయకుడు అడ్డుకోవ దం ఏమిటని సూర్యచంద్ర ఎత్తిచూపారు. "ఏది ఏమైనా అధికారులు నుండి వెనక్కి వెళ్ళిపోయిన సొమ్ముని తిరిగి రప్పించి బాధితులకు అందించడంతోపాటు అందుకు కారకులైన స్థానిక నాయకులు పై చర్యలు తీసుకునే వరకు తాను చేస్తున్న పోరాటం వెనక్కు తగ్గేదే లేదని ఆయన తెగేసి తిప్పారు. పాఠంశెట్టి శ్రీదేవి, పాఠంశెట్టి సత్తిబాబు, అలాగే జనసైనికులు కలిసి బరాజ్, గంధం ప్రభాకర్, ఎలుబంటి శివ, సూరంపాలెం బాలు, రామకృష్ణాపురం విజయ్, ఎద్దు వీరబాబు, నూకల సాయి, సూరంపాలెం శివ, చిట్టిడి సురేంద్ర, పాతిరెడ్డి శేఖర్ తదితర జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు జగన్ తిట్ల కాంట్రాక్టులు అప్పజెప్పారు : గునుకుల కిషోర్



నెల్లూరు (జనస్వరం) : భయపడిన వైసిపి నాయకులారా డైపర్లు తొడుక్కోండి అంటూ జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గాంధీ బొమ్మ వద్ద పవన్ కళ్యాణ్ చంద్రబాబు భేటీని విమర్శిస్తున్న వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలను ఖండిస్తూ విన్నూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఎక్కువ తిడితే వాళ్లకి ఎక్కువ మొత్తం అప్పజెప్తారు.. జగన్మోహన్ రెడ్డి అందరికీ తిట్లమని ఎవరేమి అడిగినా తిట్లమని నేర్పిస్తున్నారు. కలెక్టర్లకు సైతం తిట్లు దండకం నేర్పించి పంపే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీకి చమర గీతం పాడే రోజు త్వరలో ఉన్నాయి కేవలం పలకరిస్తేనే ఒక్కొక్కరికి కారిపోతుంది. పొత్తులో ఉన్నాయా లేదా అనేది మీకు అనవసరం పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో రాజకీయంగా అతను సంచలనం సృష్టించబోతున్నారు. ప్రజలను అష్ట కష్టాలు గురి చేస్తున్న మీకు సుపరిపాలన ఎలా ఉంటుందో పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ చూపిస్తారు. పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను శాసించునన్నారనే మాట వాస్తవం. పదవుల్లో ఎవరైతే ఉన్నారో వాళ్ళందరూ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది లేకపోతే రానున్న రోజుల్లో దీనికి తగిన తగిన మూల్యం చెల్లించాల్సివస్తుంది. అధికారం మదంతో రగిలిపోతున్న ఊరు కుక్కల అరుపులతో రాష్ట్రమంతా గోలగోలగా ఉంది. పవన్ కళ్యాణ్ ఏం చేస్తారు ఎలా చేస్తారు? ఎప్పుడు చేస్తారు ఎట్టా చేస్తారని తప్పిస్తే వైసిపి మంత్రులకు వైసీపీ నాయకులకు వేరే పని లేదు. పవన్ కళ్యాణ్ చంద్ర బాబును ఎలా కలిశారు ఎప్పుడు కలిశారు.. ఎక్కడ కలిశారో ఏమనుకుంటున్నారు.. అసలు మీరేమను కుంటున్నారు రా.. కలిస్తే ఓడిపోతాం అనుకుంటున్నారా.. అది చెప్పండి ఒక్కొక్కడికి చెడ్డీలు తడిసి పోతున్నాయి. అందరూ కలిసి డైపర్లు కొనిస్తామని హేళన చేసినా కూడా మీకు సిగ్గు రాదని అన్నారు. విలువైన అధికారం కలిగిన మీ సమయాన్ని వ్యక్తిగత ప్రతిపక్షాల పార్టీల దూషణలతో పబ్బం గడుపుతున్నారు. జబర్దస్త్ రోజా ఆంబోతు రాంబాబు రోగ్ రమేష్ గుడిసెట్టి అమర్నాథ్ ఇలా అనేకమంది ఎవరేం చేస్తున్నారు? అనే మొరుగుతూరు తప్పితే పదవులు అధిరోహించిన మీరు మద్యపాన నిషేధం ఎందుకు చేయలేకపోయాం..? స్కూల్లోకి కాలేజీలకి కాకుండా నేరుగా బీసీలకు ఖాతాలో వేస్తున్న స్కాలర్షిప్ ఎందుకు వేయలేకపోతున్నామో.. యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వ లేకపోతున్నామో..? గవర్నమెంట్ ఉద్యోగులకు సమయానికి వేతనాలు ఎందుకులేక పోతున్నాము..? కొత్త కంపెనీలు రాష్ట్రానికి ఎందుకు రాలేకపోతున్నాయో...? ఆలోచించండి. ప్రతిపక్షాలకు ప్రజలు ఎక్కడ దగ్గరవుతారో అని కొత్త జీవోలు ప్రవేశపెట్టి సైకో పాలనను తలపిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, నిర్మల, హరి, ప్రశాంత్ గౌడ్, కంథర్ భాషా, చిన్నరాజా, షాజహాన్, వినోద్, బాలు, ప్రతాప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పనికిమాలిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఆత్మపరిశీలన చేసుకోవాలి

### కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు సిటీ (జనస్వరం) : నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 242వ రోజున 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ మూడు జెండాలు సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నిన్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉత్తరాంధ్ర సమస్యల గళాన్ని వినిపించే యువశక్తి కార్యక్రమం ఘన విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని, ఆ భారీ బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని, ప్రజా ఆదరణ అధికార వైసీపీ ఆగడాలకు చెంపపెట్టు అని అన్నారు. మూడేళ్ళ తమ పదవీ కాలంలో కనీస అభివృద్ధి కూడా చేయలేని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇప్పుడు అభద్రతాభావంతో పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారన్నారు. మాజీమంత్రి పేర్ని నాని కాపు కులం కార్డు వాడుకుంటూ పవన్ కళ్యాణ్‌పై పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారని, ఇకమీదట కూడా కాని కొనసాగితే కాపుల చేతిలోనే దెబ్బలు తినే పరిస్థితి వస్తుందన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్యే, మంత్రులుగా చేసిన తన తండ్రి, తాతల గురించి మాట్లాడుతున్నారని, వారినే అడిగి అసలు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉంటే బాధ్యతలు ఎలా ఉంటాయో, పోర్ట్ ఫోలియో ఎలా ఉంటుందో తెలుసుకోవాలని, ఇప్పుడు ఈ వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా అనుభవిస్తున్న పరిస్థితులు ఎలా ఉన్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఎదురవబోతున్న ఘోర ఓటమిని తలచుకునే అభద్రతాభావంలోకి వీరు వెళ్లిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామర్రు నియోజకవర్గంలో సంక్రాంతి వేడుకలు

పామర్రు, (జనస్వరం) : పామర్రు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి అంబటి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిగిశెట్టి కీర్తన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కీర్తన మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి రైతు కుటుంబంలోను సుఖసంతోషాలతో, సిరిసంపదలతో ఉండాలని కోరుకున్నారు. అలాగే ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాలకుల దాష్టికాలతో ఉత్తరాంధ్ర యువత విసిగిపోయారు

- వైసీపీ ప్రభుత్వంపై యువత తిరగబడడం ఖాయం
- యువత భవితే లక్ష్యంగా జనసేన పార్టీ ఆవిర్భావం
- జనసేన ఆవశ్యకతను ఖచ్చితంగా తెలియచేస్తుంది
- జనసేనకు మద్దతిస్తేనే పాలకొండ నీటి ప్రాజెక్టులకు పట్టిన గ్రహణం వీడుతుంది
- జనసేనపార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్



మంగళగిరి, (జనస్వరం) : దశాబ్దాల తరబడి పాలకుల దాష్టికాలకు ఉత్తరాంధ్ర యువత బలైపోయారని.. వారి రాజకీయ క్రీడలో పావులుగా మాత్రమే మిగిలిపోయారని జనసేన పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. గిరిజనుల్ని, వెనుకబడిన కులాల ప్రజలను కేవలం ఈ ప్రభుత్వం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని మండిపడ్డారు. ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాల్లో పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. యువత జీవనోపాధి కోసం సుధూర ప్రాంతాలకు వలసలు పోక తప్పడం లేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ దాష్టికాలు మరీ పెరిగిపోయాయి. పాలకుల దాష్టికాలు తట్టుకోలేని పరిస్థితుల్లో వారి మీద తిరుగుబాటుకు ఉత్తరాంధ్ర యువత సిద్ధమవుతున్నారు. జనసేన యువశక్తి సభ ఆ తిరుగుబాటుకు బీజం వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత భవితకు బాటలు వేసే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించారు. ఇదే శ్రీకాకుళం జిల్లా తిత్లీ తుఫానుకు అతలాకుతలం అయినప్పుడు గ్రామ గ్రామాన పర్యటించి యువత వేదనను గ్రహించారు. ఆ రోజు వీరికి కావాల్సింది 25 కేజీల బియ్యం కాదు.. 25 సంవత్సరాల భవిష్యత్తు అని నిర్ణయించుకున్నారు. అందుకే సుధీర్ఘ రాజకీయ ప్రస్థానానికి సిద్ధమయ్యారు. ఉత్తరాంధ్రతో పాటు యావత్ ఆంధ్రప్రదేశ్ యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ఈ నెల 12వ తేదీ రణస్థలంలో జరగనున్న యువశక్తి సభలో ఓ బృహత్తర ప్రణాళిక ప్రకటిస్తారు. పవన్ కళ్యాణ్ తన విజన్ ఆవిష్కరిస్తారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి యువశక్తి సభకు మద్దతు తెలపాలి. అదే వేదిక మీద 100 మంది యువతకు గళం విప్పే అవకాశం కల్పించారు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. యువశక్తి సభా వేదిక నుంచి పవన్ కళ్యాణ్ చేసే ప్రకటన రాష్ట్ర భవిష్యత్తుకు.. యువత భవిష్యత్తుకు ఓ దిక్సూచి అవుతుంది. రాష్ట్ర భవిష్యత్తుకు జనసేన పార్టీ ఆవశ్యకత ఏంటో తెలియచేస్తుంది. శ్రీకాకుళం జిల్లా నుంచి యువత పోరాటం మొదలు కావాలి. దశాబ్దాల తరబడి ఉత్తరాంధ్ర ప్రాంతం నిర్లక్ష్యానికి గురయ్యింది. పాలకొండ ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో గర్భిణి స్త్రీలు డోలీల మీద ఆధారపడుతుండడం పాలకుల మోసానికి పరాకాష్ట. కేరళ లాంటి రాష్ట్రాల్లో ఎక్కడో కొండ మీద ఉన్న ఇంటికి కూడా వాహనం వెళ్లే ఏర్పాటు ఉంటుంది. మన గిరిజన ప్రాంతాలకు కాలినడక కూడా కష్టమే. మన నియోజకవర్గంలో తోటపల్లి కాలువ ఆధునీకరణ పనులు నాలుగేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. జంపరకోట రిజర్వాయర్ ఏకంగా నాలుగు దశాబ్దాలుగా కాలంగా ఊగిసలాట మధ్య కొట్టుమిట్టాడుతుంది. నాడు రూ.2 కోట్లతో పూర్తయ్యేది. ఇప్పుడు రూ. 25 కోట్లకు చేరింది. ఇప్పటికీ దారీ తెన్నూ లేదు. భామిని కొండలోయగడ్డ రిజర్వాయర్ దశాబ్ద కాలంగా మూలుగుతోంది. రైతులు నీరందక నానా పాట్లు పడుతుంటే ఎన్నికలు వచ్చినప్పుడు పూర్తి చేసేస్తాం అంటారు. సంక్షేమానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ఈ ప్రభుత్వం రైతుల కోసం రూ. 25 కోట్లు ఎందుకు ఖర్చు చేయదు? కిమ్మి – రుషింగి వంతెన పదేళ్లుగా నిర్మాణం నడుస్తూనే ఉంది. ఒక్క పిల్లర్ వేస్తే పూర్తయ్యే పనిని సాగదీస్తూనే ఉన్నారు. ప్రజలు నది మీద ఇంకా ప్రమాదకర స్థితిలో ప్రయాణిస్తూనే ఉన్నారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారానికి ఒక్కటే సమాధానం జనసేన పార్టీ అధికారంలోకి రావాలి. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలి. ఆ దిశగా యువత అడుగులు వేయాలి. యువశక్తిని జయ ప్రదం చేయడం ద్వారా మీరంతా జనసేన వెనుక ఉన్నారన్న సంకేతం పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రియాంక, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, మంగళగిరి నియోజకవర్గ యువజన నాయకులు చిట్టెం అవినాష్, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వర రావు (ఎస్ఎన్ఆర్), సీనియర్ నాయకులు కొండలరావు, పాలకొండ ఇంచార్జీ సత్తిబాబు, మంగళగిరి పట్టణం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ముక్కలాట ముఖ్యమంత్రి

## రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూస్తున్నాడు

పదిక మీద వైసీపీ ఎంపీటీసీ జనసేనలో చేరారు. పంచాయితీల నిధులు రావ డం లేదని చెప్పారు. మీరు పోరాటం చేయకపోతే ఎలా వస్తాయి? మీరు జనస్ని స్టాండ్ తీసుకున్న రోజున మీ నిధులు దారిమళ్లించం, జనసిన ప్రభు త్వం పూర్తి స్థాయిలో వచ్చినా.. మిశ్రమ ప్రభుత్వం వచ్చినా పంచాయితీలకు అండగా నిలబడ తాం. కోస్టల్ కారిడార్ నిధులు దారిమళ్లించం, నాకు ఆర్థిక అవసరాలు లేవు. ఇంతకా లం అవినీతి పరుల పాలన చూశారు. నిజాయితీప రుల పాలన ఒక్కసారి చూడ ండి. ఇన్ని సంవత్సరాల నుంచి నన్ను చూస్తు న్నారు. సొంత డబ్బునే వదిలేసుకు న్నా. రైతు భరోసా కోసం ఎవరైనా డబ్బు ఇస్తే దాన్ని వేరే అకౌంట్ లో వేస్తు న్నాం. ఒక్కసారి నమ్మక తప్పదు. నమ్మక పోతే మార్పు రాదు. వారాహితో వస్తాం. వాహ నం. సిద్ధంగా ఉంది. ఎవడాపు తాడో నేనూ చూస్తా. 151 మంది వచ్చినా భయప డం. ఈ దేశంలో మీకు ఎంత హక్కు ఉందో అంతకు మించి హక్కు మాకుంది.

**ఒంటరిగా వెళ్లి వీర మరణాలు అవసరం లేదు.**

వచ్చే ఎన్నికలకు ఓటు చీలకూడదు. అలా అని నేను సీట్ల గురించి మాట్లాడ లేదు. మాట్లాడను కూడా. వ్యూహం ఉండాలి. ఒంటరిగా వెళ్లి వీర మరణాలు అవసరం లేదు. ఒంటరిగా వెళ్తే గెలిపిస్తామని గ్యారెంటీ ఇస్తారా? మీరంతా నా కుటుంబం అనుకున్నాను. నా కుటుంబమే నిలబడకపోతే నేను మాత్రం ఏం చేయను. నేను చాలా పకడ్బందీగా ఆలోచించే చెబుతున్నా.. ఒంటరిగా వెళ్లడా నికి ఇబ్బంది లేదు. భయపడే వ్యక్తిని కాదు. రాజకీయం నాకు బాధ్యత, కొన్ని కులాలను వర్గశత్రువులు గా ప్రకటించి, మతాల మధ్య చిచ్చు పెడితే కుదరదు. దేవాలయాల్ని అపవిత్రం చేసిన వారిని శిక్షించకుండా వదిలేయడం. కుదరదు, ఒంటిరిగా వెళ్లే స్థాయిలో మీరు నాకు నమ్మకం కలిగిస్తే నేను అప్పుడు నిల బడతా. అందర్నీ హింసించే వాడిని ఎదుర్కోవాలి. అలా అని గౌరవం తగ్గకు ండా లొంగిపోకుండా కుదిరితే చేస్తాం. లేదా ఒంటరిగానే వెళ్తాం. ఎక్కడా తగ్గం. నేను దామాషా పద్ధతి అని చెప్పా ను. రాజ కీయం అంతా మూడు కులాల చుట్టూతే తిరగడమేంటి? రెడ్డి, కమ్మ, కాపు అంటారేంటి? మిగిలిన కులాలు లేవా? ఇది మారాలని నేను కోరుకుం టున్నా. రూలింగ్ కాస్ట్ కాన్సెప్ట్ కి నేను వ్యతిరేకం. మనమంతా సమానం అన్ని కులాలు సమానం. కొన్ని కులాలు సమాన త్వానికి పెద్దన్న పాత్ర పోషిస్తానంటే మనస్ఫూర్తిగా స్వాగతం. పలుకుతాం.

**మీరు మారకుంటే మరో ఐదేళ్లు ఎగిరిపోతాయి**

మీరు నిలబడకపోతే మార్పు రాదు. మన కోసం ఒక తరం త్యాగం చేస్తే అ త్యాగా ల ఫలితాల కారణంగా ఉన్నాం. స్వతంత్రం కావాలంటే చిన్నపాటి కష్టా లు తప్ప వు. మీరు అది కూడా చేయలేమంట నేనేం చేయలేను. నన్ను చంపడానికి సుపారీ ఇచ్చారు. మేము రాకపోతే చంపిస్తామంటే ఇటువంటి పనికి మాలిన వెదవలకి భయపడను. ఉత్తరాంధ్ర వలసలు నివారించడానికి.. మీకు జెట్టీలు నిర్మించడానికి నేను సిద్ధాం ఉన్నను. మీరు అల్లూరి స్ఫూర్తితో బయట కు రావాలి. పొద్దున్నే పథ కం కింద డబ్బులు ఇస్తా.. సాయంత్రం సారాయి కింద పట్టుకుపోతా అనే ప్రభు త్వం కావాలా? నవరత్రాలు అన్నాడు. పథకాలు ఇస్తున్నాడు. జనసేన ప్రభుత్వం వస్తే నేను మా ప్రభుత్వం మీకు వచ్చే పథకాలు ఇంకా మంచిగా ఇస్తాం తప్ప తీసేయం. అమ్మఒడి పథకానికి రూ. 15 వేలు రోజుకి 35 రూపాయిలు. ఆటో సోదరులకు ఇచ్చేది రూ.10 వేలు రోజుకి రూ. 27 వైఎస్ఆర్ చేయూత కింద రోజుకి 51 రూపాయిలు, నేతన్న నేస్తానికి 65 రూపాయిలు రోజుకి. ఆ డబ్బుకి అమ్ముడు. పోకండి. మీకు మేము భవిష్యత్తు ఇస్తాం. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తాం. పరిశ్రమ లు లేకుండా సంక్షేమ పథకాలు ఎలా సాధ్యం? పరిశ్రమలు పెట్టాలంటి వాటాలు అడిగితే ఆంధ్రప్రదేశ్‌కి ఎవరొస్తాడు. ఉత్తరాంధ్రలో జీడి తోటలు ఉన్నాయి క్యాషూ బోర్డు పెట్టారా? పలాసలో కొబ్బరి తోటలు ఉన్నాయి. కోకో నట్ బోర్డు పెట్టారా? మేము పెట్టిస్తాం. జెట్టీలు కట్టిస్తాం. జీవో 217ని ఇలా చించేశాం. మేము నిలబడతాం. పారిపోము.. మీరు నిలబడా లి. ఈ సారి కూడా మీరు మారకుంటే మరో ఐదేళ్లు జీవితం ఎగిరిపోతుంది. ఇంత ఊడిగం చేసే పోలీసులకు ఒక్కో ఉద్యోగికి టీఏ, డీఏ, సరండర్ లీవ్ డబ్బు కలిపి లక్షా 45 వేలు ఇవ్వాలి. పోలీసు ఉద్యాలకు వయో పరిమితి పెంచాలి. నోటిఫికేషన్ ఇవ్వకుండా. మూడేళ్లు వయోపరిమితి మాత్రమే పెంచుతామంటే కుదరదు. మీరు చేసిన తప్పుకి తెలంగాణ మాదిరి 5 ఏళ్లు వయోపరిమితి పెంచాల్సిందే.

**కోటి కంటే నాకు కోట్లాది జీవితాలే ముఖ్యం.**

జనసేన పాలనలో ఉత్తరాంధ్ర వలసలు ఆపుతాం. విశాఖ పారిశ్రామిక వాడల్లో సెఫ్టీ ఆడిట్ చేయిస్తాం. యుద్ధ ప్రాతిపదికన రోడ్లు నిర్మిస్తాం. అక్రమ మైనింగ్ చేస్తే శిక్షిస్తాం. రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి తీసుకు వస్తాం. వలసల రాజధానిని ఆర్థిక రాజధానిని చేస్తాం. నాగవళి, వంశధార మినీ ప్రాజె క్టుల పను లన్నీ చేయిస్తాం. మత్స్యకారులు పాకిస్థాన్ వెళ్లే పనీ లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాం. గిరిజన యువత ఇష్టం లేకున్నా గంజాయి సాగు చేస్తూ ఇబ్బంది. పడుతున్నారు. ఆ పరిస్థితుల నుంచి బయటకు తీసుకువ స్తాం. విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ ఆలస్యం కాకుండా చూస్తాం. ఆంధ్రా యూనివర్సిటీ ప్రక్షాళన చేస్తాం. వైసీపీ కార్యాలయంగా మార్చిన ప్రతి వ్యక్తిని దోషులుగా పరిగణిస్తు న్నాం. మీకు శిక్షలు పడతాయి. మీకు విన్నపం. ఈ ఎన్ని కలు చాలా కీలకమైనవి. మీరు మమ్మ ల్ని నమ్మాలి. మీ కోసం రోడ్ల మీదకు వస్తా ను. మీ ఒంటి మీద దెబ్బ పడితే నా ఒంటి మీద పడినట్టే. మీ కోసం పదేళ్లు నిలబ డ్డాను. రోజుకు కోటి వదులుకుని కోటి మంది అన్నదమ్ముల కోసం వస్తున్నా.. నాకు కోటి కంటే కోట్లాది జీవితాలు ముఖ్యం. అడ్డదారులు తొక్కడం ఇష్టంలేకే సిని మాలు చేస్తున్నా, పార్టీ కోసం ఇచ్చే విరాళాలకు టీ ఖర్చులు సహా లెక్కలు చెబుతా, నేను మిమ్మల్ని మోసం చేయను. ఓ కులానికి కొమ్ము కాయను. నా కులానికి ఇచ్చిన గౌరవమే అన్ని కులాలకి ఇస్తాను. ఉత్తరాంధ్రకి ఇస్తానన్నారు.

# పవన్ అంటేనే వైసీపీ వెన్నులో భయం

### జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు



**ఏలూరు (జనస్వరం) :** వైసీపీ వచ్చే ఎన్నికల తర్వాత తట్టా, బుట్టా సర్దేయడమే అని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయడు హెచ్చరించారు. యువశక్తి సభలో జన సేనాని పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై వై.సి.పి మం త్రులు మూకుమ్మడి మాటల దాడి చేయడంపై జనసేనికులు మండిపడుతున్నారు. తమ అధినేత పవన్ అంటే వైసీపీ భయపడుతోందని, చంద్ర బాబుతో పవన్ కల్యాణ్ కలిస్తేనే వైసీపీ నేతల ప్యాంటు తడి చిపోయాయని ఇక కలిసి పోటీ చేస్తే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదనే భయంతో పవన్ కల్యాన్‌ను టార్గెట్ చేశారని జనసేన విమ ర్శిస్తోంది. మంత్రుల ఎదురుదాడిపై పీఏసీ మెం బర్ నాగబాబు ట్విటర్ జనసేన వేదికగా ట్వీట్‌ను ప్రశంసించారు. వైసీపీ మగ ముత్తైదువలు మీడి యా ముందుకొచ్చి మొరగడం మొదలు పెట్టారు, వాయినాలు ఇచ్చి పంపండి అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారన్నారు. ఒక సభ పెట్టి విమర్శలు చేస్తే ఏకంగా మంత్రులు మూకుమ్మడిగా దాడి చేయడం వెనుక ఉద్దేశం అదేనన్నారు. వైసీపీ ఇక తమ ప్రత్యర్థి పవన్ కల్యాణ్ భావిస్తోందా..? అంటే అవుననే సమాధానం జనసేన నుండి విని పిస్తోంది. జనసేన అధినేత పవన్. కల్యాణ్ బయ టకు వచ్చి ఏ పర్యటన చేసినా వైసీపీ మంత్రులు దగ్గర నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు వరుసగా మాటల దాడి చేస్తున్నారని తెలిపారు. దీంతో పవన్ కల్యాణ్ తమ రాజకీయ ప్రత్యర్థిగా వైసీపీ భావిస్తుందన్నారు. అంతే కాదు భవిష్యత్లో వైసీపీని బలంగా ఢీకొట్టే వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే అన్నారు.

# దువ్వాడ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆముదాలవలస ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్

**ఆముదాలవలస (జనస్వరం) :** జనసేన ఆధ్వర్యంలో జరిగిన యువశక్తి సభ విజయవంతం అవడంతో ప్రభుత్వ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అందులో భాగంగానే ఈ జిల్లా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఎప్పటిలాగే శృతిమించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద చేసిన వ్యాఖ్యలను ఆము దాలవలస ఇంచార్జ్ రామ్మోహన్ తీవ్రంగా ఖండించారు. దువ్వాడ శ్రీను మాట్లాడిన మాటలు రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ఏ ఒక్కరు కూడా హర్షించారని, ఆయన కుటుంబ సభ్యులు కూడా హర్షించారని తెలి పారు. అలాగే దువ్వాడ శ్రీను ఇది మొదటి సారి కాకుండా గతంలో కూడా ఇలాగే తీవ్ర మైన పరుష పదజాలాలను జనసేన అధ్య క్షులు వారి మీద ఉపయోగించడం జరిగి ంది. మరి పోలీస్ శాఖ ఇదంతా చూస్తూ ఎందుకు చోద్యం వహిస్తుంది? ఎందుకు సుమోటోగా ఆ వాఖ్యలను తీసుకుని ఆయన మీద కేసు పెట్టట్లేదు? అందుకే పవన్ కళ్యా ణ్ ఎప్పుడు చెప్తారు తప్పు చేస్తే తన మెడైన తెగే చట్టం తీసుకురావాలని చెబుతారు. భవిష్యత్తులో మళ్లీ దువ్వాడ ఎలానే నోరు జారితే జనసేన చూస్తూ ఊరుకో మని దువ్వాడకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. మళ్లీ ఇటువంటి వాఖ్యలు మాట్లాడితే మేము మా జనసేన శ్రేణులు ఎంతకైనా తెగిస్తాయని ఘాటుగా హెచ్చరించారు.




సంక్రాంతి శుభాకాంక్షలు-శ్రీ పవన్ కళ్యాణ్

## జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలి

**వీరఘట్టం, (జనస్వరం) :** నడుకూరు గ్రామంలో జనసేన నాయకులు ఆధ్వ ర్యంలో ప్రవాస భారతీయులు దినోత్సవా న్ని పురస్కరించుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జి.ఓ 1ని తక్షణమే రద్దు చేయాలని జనసేన పార్టీ నాయకులు నోటికి రూమర్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మత్స పుండరీకం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సీఎం జగన్ నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా జి.ఓ 1 ఇచ్చారని, నిర్బంధ, చీకటి జీఓ తో రహ దారులు, వీధుల్లో, సమావేశాలు, ర్యాలీ లు చేయకుండా నిర్బంధాన్ని తీసుకురా వడం హక్కులకోసం పోరాడే వ్యక్తులకు, ప్రశ్నించే వ్యక్తులకు, ప్రజా స్వామిక శక్తు లకు గొంతు నొక్కడమేనని దీనిని తక్షణ మే రద్దు చేయాలని, జీఓ1 రద్దు అయ్యే వరకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పోరాడాలని పుండరీకం పిలు పునిచ్చారు. పౌరహక్కులపై నిర్బంధం తీసుకురావడం సరైన చర్య కాదన్నారు. జీఓ1ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

పాఠకులకు మనవి

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుం టున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl